సాక్షి 24|7

శ్రీకాకుళం


సోమవారం 1-1-2018

2018 నూతన సంవత్సర సంబరాలు మిన్నంటే వేళ..
Cell Point వారి
హ్యాపీ న్యూ ఇయర్ !!



(Dwaraka) https://t.me/telugudailynews

అంకెలు కలపండి రంగులు వేయండి





పక్కన రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

నాన్నా చెప్పవా

గాల్లోంచి నీటిని వేరు చేయవచ్చా?




గాల్లో అనేక వాయువులతో పాటు నీటి ఆవిరి కూడా ఉంటుందన్న సంగతి మీకు తెలుసు కదా. గాలి లోని ఈ నీటి ఆవిరిని చల్లార్చి, వేరు చేయడం ద్వారా మనం మంచి తాగునీటిని పొందవచ్చు. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ''వాటర్ మిల్'' (జలయంత్రం) పేరుతో శాస్త్రజ్ఞులు ఈ మధ్యనే ఒక ప్రత్యేక పరికరాన్ని రూపొందించారు. వాటర్ ఫిల్టర్ లాగా చాలా సులభంగా వాడుకొనేందుకు వీలయ్యే ఈ సాధనం త్వరలోనే ప్రపంచమంతటా అందుబాటులోకి వస్తుందని అంటున్నారు. ఏ ప్రదేశంలో ఉంచినప్పటికీ అక్కడి గాలిని స్వీకరించి, అందులోని నీటి ఆవిరిని వేరుచేసి, దానిని చల్లార్చి నీరుగా మార్చి ఈ పరికరం మనకు అందిస్తుంది. ఎడారి ప్రాంతాలు, నీటికి కటకటగా వుండే ప్రాంతాల వారికి 'వాటర్‌మిల్' ఒక వరం లాంటిదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇప్పటికి కొన్ని వేల సంవత్సరాల కిందట మన భూగోళం మీద కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ తమ నీటి అవసరాలను తీర్చుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. క్రిమియా అనే ఎడారి ప్రాంతంలో నివసించే ప్రజలు దాదాపుగా ఒక పిరమిడ్ ఆకారంలో వుండే కట్టడాలను నిర్మించి వాటి సాయంతో మంచినీటిని ఉత్పత్తి చేసుకునే వారు.


సముద్రం నుంచి బయలుదేరి ఎడారి మీదుగా ప్రయాణించే గాలి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్ల ద్వారా పిరమిడ్ (లాంటి కట్టడం) లోకి వెళ్లేది. ఆ వేడిగాలి పిరమిడ్‌లోకి వెళ్లగానే దాని లోపలి గోడలకు తగిలి చల్లబడేది. ఇందుకు అనువుగా ఆ కట్టడం లోపలి గోడల్లో లెక్కలేనన్ని రంధ్రాలు, చిన్న చిన్న సొరంగ మార్గాలు వుండేవి. ఇలా సముద్రపు గాలి చల్లబడగానే అందులోని నీటి ఆవిరి చిన్న చిన్న తుంపరల్లాగా పిరమిడ్ గోడలకు అంటుకొనేది. ఈ ప్రక్రియ మళ్లీ మళ్లీ జరుగుతూ వుండడంతో చిన్న చిన్న నీటి తుంపరలు క్రమేణా పెద్ద చుక్కలుగా మారి, రాతి కట్టడం గోడల వెంబడి జారి కిందికి చేరుకునేవి. ఆ విధంగా కట్టడం కింది భాగంలో పెద్ద మొత్తంలోనే నీరు సేకరించబడేది. పురాతత్వ శాస్త్రజ్ఞులు జరిపిన తవ్వకాలలో ఇలాంటి కట్టడాలు బయట పడినప్పుడు వారి తెలివితేటలకు నిజంగానే అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.

లెక్కించండి

కింది బొమ్మలో ఎన్ని త్రికోణాలు ఉన్నాయో లెక్కించండి



కింద ఇచ్చిన ఆవు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



పక్కన ఉన్న ఆరు నీడలలో కింద రంగులలో ఉన్న బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి



(Dwaraka) https://t.me/telugudailynews

సాక్షి 24|7
శ్రీకాకుళం సోమవారం 1-1-2018

టెట్ పై సర్కారు తికమక

- ఆందోళన వ్యక్తం చేస్తున్న అభ్యర్థులు

13లో ▶

నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తాం: కలెక్టర్

18లో ▶

కోటి ఆశలతో.. కొత్త సంవత్సరంలోకి..

నువ్వు అనుకున్నది
సాధించాలి
నిన్ను విజయం వరించాలి
నిన్ను అందరూ పొగుడుతుండాలి
నేనది చూసి మురిసిపోవాలి
అది ఈ..నూతన సంవత్సరం నుంచే
ఆరంభవ్వాలని... ఆకాంక్షిస్తూ...
2018 కొత్త సంవత్సరం
శుభాకాంక్షలతో.. సాక్షి



కష్టాలు చూసైనా..
చలించరా?

- సర్కారు తీరుపై వంశధార నిర్వాసితుల ఆవేదన
- నిర్వాసిత కాలనీల్లోని పూరిళ్లలో చలిలోనే జీవనం
- చివరకు అధికారుల విరాళాలతోనే దుప్పట్ల పంపిణీ
- ముఖం చాటేసిన మంత్రులు, టీడీపీ ఎమ్మెల్యేలు

ఈ చిత్రంలో ఉన్న వృద్ధురాలి పేరు దాలి చిన్నమ్మి. వంశధార ప్రాజెక్టు ప్రభావిత గ్రామమైన పాడలిలో ఆమె ఇంటిని నెల రోజుల క్రితం అధికారులు నేలమట్టం చేశారు. దీంతో బలవంతంగానే అక్కడికి 13 కిలోమీటర్ల దూరంలో కొత్తూరు మండలం కర్లెమ్మ పంచాయతీ పరిధిలోని నిర్వాసిత కాలనీకి భర్త దాలయ్యతో కలిసి వచ్చింది. తాను పుట్టి పెరిగిన ఊరు, ఇల్లు, పొలం వదిలేయడంతో దిగులు చెందిన దాలయ్య డిసెంబరు 15న గుండెపోటుతో చనిపోయాడు. ఇప్పుడు చిన్నమ్మి ఒంటరిగా మిగిలిపోయింది. గూడు ఎలా కట్టుకోవాలో తెలియక చలిలోనే గడుపుతోంది ఆ వృద్ధురాలు!



చిత్రంలో ఉన్నది టంకాల అప్పారావు దంపతులు. పాడలి గ్రామంలోని వారి ఇల్లు కూల్చేసిన తర్వాత 20 కిలోమీటర్ల దూరంలో ఎల్ఎన్ పేట మండలం శ్యామలాపురం వద్ద నిర్వాసిత కాలనీకి మూడు వారాల క్రితమే వచ్చారు. అంతకుముందు నెల రోజుల క్రితమే అధికారులు ఇచ్చిన పట్టా ఉన్నా ఆ స్థలంలో ఇప్పటికిప్పుడు ముహూర్తాలు లేక ఇల్లు నిర్మించుకోలేని పరిస్థితి. తమ వస్తువులనే కాకుండా చలి నుంచి తమనూ రక్షించుకోవడానికి ఈ గుడిసెను నిర్మించుకునే పనిలో ఉన్నారు ఆ దంపతులు.



సాక్షి ప్రతినిధి–శ్రీకాకుళం:

వారే కాదు వంశధార ప్రాజెక్టు నిర్వాసితుల్లో సుమారు 2 వేల కుటుంబాలకు ఇదే పరిస్థితి. ఒకవైపు నీరు నిండాల్సిన హిరమండలం రిజర్వాయరు పనులు పూర్తికాలేదు! మరోవైపు వంశధార నది నుంచి రిజర్వాయరులోకి నీరు తీసుకెళ్లే వరద కాలువ పనులు మందకొండిగా సాగుతున్నాయి! ఈ దృష్ట్యానే సంక్రాంతి

- మిగతా 17లో ▶

విన్నపాలు వినవలె..

అధికారులు మరోసారి ప్రజల ముందుకు వెళ్లేందుకు సన్నద్ధమవుతున్నారు.


- గతంలో అందించిన వినతులకే జరగని న్యాయం
- మరోసారి వినతుల స్వీకరణకు అధికారుల సన్నద్ధం
- గత నాలుగు జన్మభూమి సభల్లో వచ్చిన వినతులు: 2,70,883
- పరిష్కారం అంతంత మాత్రమే
- రేపటి నుంచి 5వ విడత 'జన్మభూమి'

వారి నుంచి వినతులు తీసుకోవడానికి.. ఎదురయ్యే సవాళ్లను స్వీకరించడానికి రెడీ అంటున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన సుమారు నాలుగేళ్లలో.. నాలుగు పర్యాయాలు 'జన్మభూమి– మా ఊరు' కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా తమ సమస్యలను తీర్చాలని.. సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని వేలాది మంది.. అధికారులకు వినతులు, దరఖాస్తులు అందించారు. అయితే వీటిలో నామమాత్రంగానే పరిష్కారమయ్యాయి. ఇలాంటి పరిస్థితిలో మరోసారి మంగళవారం నుంచి 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని చేపట్టాలని సర్కార్ నిర్ణయించింది. ఇంతవరకూ బాగానే ఉన్నా.. గతంలో తాము చేసిన దరఖాస్తులకే న్యాయం జరగలేదని.. మరోసారి ఈ కార్యక్రమం ఎందుకోనని జనం ప్రశ్నిస్తున్నారు.

జన్మభూమి - మా ఊరు

శ్రీకాకుళం పాతబస్టాండ్: గతంలో నాలుగుసార్లు నిర్వహించిన జన్మభూమి కార్యక్రమం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని.. ఈ పరిస్థితిలో మరోసారి దీన్ని నిర్వహించడం వల్ల ఉపయోగం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రేషన్ కార్డులు, ఇళ్లు, పింఛన్లు, రుణాలు మంజూరు చేయాలని కోరుతూ గత నాలుగు

వివరాలు 17లో ▶

An ISO 9001 - 2000 Certified ®
పాజిటివ్ హోమియోపతి
నూతన సంవత్సర శుభాకాంక్షలు
100% నేచురల్ హోమియోపతి
సైనుసైటిస్, టాన్సిలైటిస్ & అడినయిడ్స్ సమస్యలతో బాధపడుతున్నరా ?
ఉచిత కన్సల్టేషన్ కొరకు : 92461 84818
సైనుసైటిస్ | టాన్సిలైటిస్ (గవద బిళ్ళలు) | అడినయిడ్స్

• తలనొప్పి • ముక్కు దిబ్బడ • శ్వాస అందకపోవటం • తరుచు జలుబు
• గొంతు నొప్పి • గొంతు వోరుపు • తరచు జ్వరం • తరచు జలుబు
• నిద్ర సమస్యలు • గురక రావటం • ముక్కు ముసుకపోవడం • గొంతులో మంట
అన్ని సీజనల్ వ్యాధులకు నివారణ మందులు ఇవ్వబడును.
ఆటిజం | సయాటికా | అల్సర్ | మైగ్రెయిన్ | ఆర్థరైటిస్ | సోరియాసిస్ | థైరాయిడ్ | హెపటైటిస్-బి | హెచ్. ఐ. వి. | అనీమియా
మూత్ర సంబంధిత వ్యాధులు | ఆస్తమా & ఎలర్జీ | డయాబెటిస్ | ఇన్‌ఫెర్టిలిటీ | పైల్స్ | కిడ్నీ స్టోన్స్ | బొల్లి & ఇంకా ఎన్నో...
Email : dr@positivehomeopathy.com | Web : www.positivehomeopathy.com | Follow us on :
ఆంధ్రప్రదేశ్ : నెల్లూరు • విజయవాడ • రాజమండ్రి • వైజాగ్ • తిరుపతి • కర్నూలు • గుంటూరు | కర్ణాటక

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

భవిష్యం

మేషం: ఉత్సాహం, పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. పనులు విజయవంతంగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు అనుకూలం.

వృషభం: సన్నిహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. పనుల్లో స్వల్ప ఆటంకాలు. వ్యాపారాలు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులకు మార్పులు ఉండవచ్చు.

మిథునం: బంధువుల కలయిక. విందువినోదాలు. పనుల్లో పురోగతి. ఆధ్యాత్మిక చింతన. వాహనయోగం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు ప్రోత్సాహం.



కర్కాటకం: శ్రమకు ఫలితం కాస్త కనిపిస్తుంది. పనుల్లో జాప్యం. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

సింహం: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. వ్యవహారాలలో విజయం. వ్యాపార, ఉద్యోగాలలో ముందడుగు వేస్తారు.

కన్య: అనుకున్న పనుల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఒక సమాచారం ఊరటనిస్తుంది. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

తుల: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. పనులు నెమ్మదిగా సాగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

వృశ్చికం: కుటుంబసమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. పనులు నిదానంగా సాగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

ధనుస్సు: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. బంధువులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటాయి.

మకరం: శుభకార్యాలకు హాజరవుతారు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి.

కుంభం: రాబడి కన్నా ఖర్చులు అధికం. పనులు నిదానంగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

మీనం: మిత్రులతో మాటపట్టింపులు. ధన వ్యయం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

దేవాలయాల నిర్వాహకులు:


- కూన పులి సూర్యనారాయణమూర్తి– మల్లిఖార్జున స్వామి దేవాలయం, పొందూరు: సెల్: 08941242934
- గన్నవరపు నాగేశ్వర శర్మ–కంచి కామాక్షి దేవాలయం, పొందూరు: సెల్: 9849442184
- కూనపులి విశ్వేశ్వర శర్మ– షిరిడిసాయి ఆలయం, పొందూరు: సెల్: 8106818284
- పొందూరు శ్రీనివాసాచార్యులు– వెంకటేశ్వర స్వామి ఆలయం, పొందూరు: సెల్: 9676814842
- సంగీతం మాస్టారు: రమణ: 9618805616
- బెహర శివప్రసాద్– యోగా మాస్టారు, పొందూరు: సెల్: 8332858419.

సంగీత, నృత్యాల కోసం..



- రఘుపాత్రుని శ్రీకాంత్, శివశ్రీ నృత్య కళా నికేతన్, డీసీసీబీ కాలనీ, శ్రీకాకుళం: :9440550330;
- ఎన్.పి.కవిత, శ్రీసత్యసాయి నృత్య కళానికేతన్, శాంతినగర్ కాలనీ,శ్రీకాకుళం: 9951543434;
- కె.శివకుమార్, శ్రీశివసాయి నృత్య కళానికేతన్, శ్రీకాకుళం: 9949861615;
- టి.నీరజ, అభినయ నృత్య నికేతన్, నక్కవీధి, శ్రీకాకుళం: 9705537328
- సుసరాపు లక్ష్మీగణపతి శర్మ, శ్రీరాజరాజేశ్వరీ సంగీతం పీఠం, కత్తెర వీధి, శ్రీకాకుళం: 9440513579
- సీహెచ్ వేంకటరావు, వీఆర్ఇన్స్టిట్యూట్, కీబోర్డు, గిటార్, వోకల్ శిక్షణకుడు, పాండురంగ వీధి, శ్రీకాకుళం: 390611285
- కీర్తిప్రియ :కూచిపూడి నృత్యాలయం. బండివీది. నరసన్నపేట 8886114849
- కేదారినాద్ : యోగా శిక్షకులు నడగాం, 9848619985
- కింజరాపు రామారావు, స్వామివివేకానందా ద్యాన యోగా కేంద్రం నరసన్నపేట 9949610210
- పొన్నాన శ్రీరాములనాయుడు శారదా సంగీత అకాడమీ భవానీపురం : 9553325636

ఆలయాలు:



- అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామి ఆలయం ఈవో: 9491000709
- శ్రీఉమారుద్రకోటేశ్వరస్వామి దేవాలయం అర్చకుడు: 9440873834
- నారాయణ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అర్చకుడు: 9490904111
- పాలకొండ కోటదుర్గమ్మ ఆలయం ఈఓ, 77994 99906

తిరుమల సమాచారం



తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ చాలా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 6 కంపార్ట్‌మెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

- ఉచిత గదులు – ఖాళీ లేవు
- రూ.50 గదులు – ఖాళీ లేవు
- రూ.100 గదులు – ఖాళీ లేవు
- రూ.500 గదులు – ఖాళీ లేవు
- రద్దీ కారణంగా జనవరి రెండో తేదీ వరకు ప్రత్యేక సేవలు రద్దు చేశారు.

ఆదిత్యుని సమాచారం



- అరసవల్లి శ్రీ సూర్యనారాయణస్వామికి సోమవారం తెల్లవారుజామున 4 గంటలకు మేలుకొలుపు, సుప్రభాత సేవ అనంతరం ఉషఃకాలార్చన ప్రత్యేక పూజలు.
- 6 గంటల నుంచి భక్తులు సర్వదర్శనం, నిత్యప్రసాద పంపిణీ.
- 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సూర్యనమస్కారాల సేవ. • స్వామి క్షేత్ర పాలకులైన భువనేశ్వరి సహిత రామలింగేశ్వర స్వామికి ఏక వార రుద్రాభిషేకాలు. • మధ్యాహ్నం12 గంటల నుంచి నిత్య అన్నదానం.
- 2:30 నుంచి ఒంటి గంట వరకు మహానివేదన సేవ. మహారాజభోగం. • నవగ్రహ మండపంలో నవగ్రహాలకు నిత్య అర్చనలతో పాటు చంద్రునికి అర్చనలు, అభిషేకాలు. • సాయంత్రం ఆరు గంటలకు మంత్రపుష్పం, మంగళ హారతి. • రాత్రి 7:30 గంటలకు ఏకాంత సేవ
- 8 గంటలకు పవళింపు సేవ

శ్రీముఖలింగం సమాచారం



జలుమూరు: శ్రీముఖలింగేశ్వరునికి సోమవారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవ, అనంతరం లోక కల్యాణార్థం ఆలయ ధర్మకర్త పర్లాఖిముండి రాజావారి పేరిట ఏక వారాభిషేకం. • 12.30 గంటలకు రాజావారి అన్నభోగం. • ఒంటిగంట నుంచి రెండు వరకూ కవాట బంధనం. • 2 గంటల నుంచి సర్వదర్శనాలు. • సాయంత్రం 5.30 గంటలకు పూజలు, నీరాజనం, మంత్రపుష్పం

- వంశధార నదికి హారతి
- అనంతరం స్వామివారికి క్షీరాన్న భోగం.
- రాత్రి 8.00 గంటలకు పవళింపు సేవ.

సింహాచలం సమాచారం



• ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, 5 గంటలకు ఆరాధన • ఉదయం 7 నుంచి దర్శనాలుప్రారంభం • ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం(దర్శనాలు నిలుపుదల) • మధ్యాహ్నం 12.15 నుంచి 2.30 వరకు దర్శనాలు • మధ్యాహ్నం 2.30 నుంచి 3 వరకు విరామం• మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7 వరకు దర్శనాలు • రాత్రి 7 నుంచి 8.30 వరకు ఆరాధన • రాత్రి 8.30 నుంచి 9 వరకు దర్శనాలు **గమనిక :** రోజూ ఉదయం సుప్రభాత సేవలో పాల్గొనే భక్తులు రూ.100 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. ఉదయం, రాత్రి జరిగే ఆరాధన సేవల్లో పాల్గొనే భక్తులు రూ.200 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. అంతరాలయంలో అష్టోత్తర పూజలో రూ.200 టికెట్ (కపుల్) తీసుకుని పాల్గొనవచ్చు. ప్రతి గురువారం జరిగే స్వర్ణపుష్పార్చనకు భక్తులు రూ. 1,116 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు.

శ్రీకూర్మం సమాచారం



• ఉదయం 6గంటలకు సుప్రభాతసేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రబోధిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం • మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం • రాత్రి 7గంటలకు నిత్యతిరువారాధన, మంగళాశాసనం • రాత్రి 8 గంటలకు పవళింపుసేవ

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	30,320–00
బంగారం(22సి. 10గ్రా.)	28,200–00
వెండి (కిలో)	39,500–00

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)

విశాఖపట్నం	రూ. 360.00
విజయనగరం	రూ. 364.00
శ్రీకాకుళం	రూ. 364.00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
₹ 100	₹155	₹ 175

శ్రీకాకుళం వాతావరణం

గరిష్టం	కనిష్టం
27.9 °	15.5 °

నేడు: గాలులు వీస్తాయి. ఉదయం చలిగా ఉంటుంది. మధ్యాహ్నం పొడిగా, సాయంత్రం నిర్మలంగా ఉంటుంది. గరిష్టం 28డి. కనిష్టం: 16డి.

రేపు : గాలులు వీయవచ్చు. ఉదయం చల్లగా, మధ్యాహ్నం పొడిగా ఉండవచ్చు. సాయంత్రం నిర్మలం కావచ్చు. గరిష్టం 29డి. కనిష్టం: 16డి.

బుధవారం: తేలికపాటి గాలులు వీయవచ్చు. ఉదయం అనుకూలంగా, మధ్యాహ్నం పొడిగా, సాయంత్రం నిర్మలం కావచ్చు. గరిష్టం: 29డి. కనిష్టం : 17డి.

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.30 జనపథం
ఉ.11.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అమ్మోరు తల్లి
ఉ.09.30 ఉలవచారు బిర్యాని
మ.12.00 గ్యాంగ్ లీడర్
మ.03.00 చెప్పవే చిరుగాలి
రా.09.00 తుఫాన్




మూవీస్ నౌ
ఉ.09.45 మినియన్స్
ఉ.11.30 జురాసిక్ పార్క్
మ.01.30 ద జంగిల్ బుక్
మ.03.20 స్పెక్టర్
రా.09.00 ద రివెనెంట్



హెచ్‌బీవో
ఉ.06.00 ట్రెసర్స్
ఉ.07.27 స్టోర్క్స్
ఉ.10.53 సూసైడ్ స్క్వాడ్
సా.06.59 మీట్ ద ఫాకర్స్
రా.09.00 మ్యాన్ ఆఫ్ స్టీల్



స్టార్ మూవీస్
ఉ.06.32 జూమ్
ఉ.08.13 ద క్రూడ్స్
ఉ.11.36 డాక్టర్ స్ట్రేంజ్
మ.01.46 ఫైండింగ్ డోరీ
రా.09.00 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 ఆనంద్
ఉ.09.00 డాన్
మ.12.00 ఖుషి
సా.06.00 భలే భలే మగాడివోయ్
రా.09.00 మాస్



జీ సినిమా
ఉ.07.30 కొరియర్ బాయ్ కళ్యాణ్
మ.12.02 ఫిర్ హెరా ఫేరీ
మ.03.20 వివాహ్
రా.09.00 బాఘీ
రా.11.49 ఆర్య: ఏక్ దీవానా

2018 సాక్షి పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

కష్టమంతా బూడిద

● అగ్నిప్రమాదంలో కాలిపోయిన వరిచేనుకుప్ప, ధాన్యం


కాలిపోయిన ధాన్యం వద్ద రైతు దంపతులు

నందిగాం: మండలంలోని పెద్దలవునిపల్లిలో శనివారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో సుమారు రూ.2 లక్షల విలువైన ధాన్యం కాలి బూడిదయ్యింది. గ్రామానికి చెందిన సంపతిరావు గణపతిరావు కౌలుకు సాగుచేస్తూ పండించిన ధాన్యాన్ని కళ్లంలో నూర్పు చేసి భద్రపరిచాడు. మరో రెండున్నర ఎకరాల చేను నూర్పుకు సిద్ధంగా ఉంది. గణపతిరావు శనివారం సాయంత్రం పని ముగించుకొని ఇంటికి చేరుకున్నాడు. అయితే అర్ధరాత్రి మంటలు చెలరేగడంతో ధాన్యం, చేను కాలిబూడిదయ్యాయి. టెక్కలి ఫైర్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణస్వామి తన సిబ్బందితో ప్రమాద స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో సుమారు 120 బస్తాల ధాన్యం అగ్నికి ఆహుతయినట్టు బాధిత రైతు తెలియజేశారు.

హిందీ పరీక్షలకు గడువు పెంపు

రాజాం రూరల్: దక్షిణభారత హిందీ ప్రచారసభ(చెన్నై) హిందీ పరీక్షలకు ఫీజు చెల్లించేందుకు గడువు పొడిగించారని ప్రచారక్ కె.మధుసూదనరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 5 వరకు రూ.10ల అపరాధ రుసుంతో ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు. వివరాలకు 99499 17365 నంబరును సంప్రదించాలని కోరారు.

ద్వితీయ వార్షికోత్సవ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు
Bollineni Medskills (A Unit of Aditya Educational Society)
ఉద్యోగం చేయాలనే SC,ST, మైనారిటి నిరుద్యోగ యువతి,యువకులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్థ A.P.S.S.D.C మరియు బొల్లినేని మెడ్‌స్కిల్స్ వారి ఆధ్వర్యంలో వైద్యరంగంలో 3 నెలలు ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించబడును.
★ జనరల్ డ్యూటీ అసిస్టెంట్ అర్హత: Inter Pass, MPHW,DMLT Any Health Course
★ ఎమెర్జన్సీ మెడికల్ టెక్నీషియన్/బేసిక్ అర్హత: Inter Science Group
కాలం: 3 నెలలు వయస్సు: 18-29 సం॥లు
మెడికల్ కోడింగ్ & బిల్లింగ్: విద్యార్హత: డిగ్రీ (B.Sc CBZ, Biotechnology, Microbiology), B.Pharmacy, BPT, B.Sc Nursing, BAMS, BHMS కాలం: 4 నెలలు
ఆయుర్వేథెరఫి పంచకర్మ & యోగా ట్రైనర్ : విద్యార్హత: 10th కాలం: 3 నెలలు వయస్సు: 18-30 సం॥లు. అన్ని వర్గాల వారికి ఉచిత శిక్షణతోపాటు భోజన, వసతి కల్పించబడును.
1 సంవత్సరం పి.జి.డిప్లొమో కోర్సులు - 4: విద్యార్హత: ఏదైన డిగ్రీ పాస్
12 బొల్లినేని మెడిస్కిల్స్ పారా మెడికల్ ఇనిస్టిట్యూషన్: విద్యార్హత: ఇంటర్ పాస్ ఏ గ్రూప్ అయినా
కోర్సులు: DMLT, DDRA,DMIT, DOM,DOA,DAM,DANS, DECG, DCARDIO,DCLT,DREST,DMST
GNM:(General Nursing and Midwifery) విద్యార్హత: ఇంటర్ పాస్ ఏ గ్రూప్ అయినా
ఇతర కోర్సులు: B.Sc Nursing, B.Sc. MLT, BPT
100% Placement Assistance
★ ఫీజు రీయింబర్స్‌మెంటు సదుపాయం కలదు
★ బ్యాంక్‌లోన్ సదుపాయం కలదు
అడ్మిషన్లు జరుగుచున్నవి
వివరములకు సంప్రదించండి: 7680945357,7337330138
మా ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా 1000 మంది పేద విద్యార్థులను బ్యాంక్‌లోన్ సౌకర్యంతో స్టైఫండ్ ఇచ్చి మా హైదరాబాద్,నెల్లూరులోని మా నర్సింగ్ కాలేజిలలో నర్సింగ్ మరియు పారామెడికల్ కోర్సులు చదివించబడును.
బొల్లినేని మెడ్‌స్కిల్స్
జెమ్స్ హాస్పిటల్ క్యాంపస్, రాగోలు, శ్రీకాకుళం.










(Dwaraka) https://t.me/telugudailynews







'రైతులకు నాణ్యమైన విద్యుత్'

రణస్థలం: రాష్ట్రంలోని రైతులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్ అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు కిమిడి కళావెంకటరావు అన్నారు. ఆయన ఆదివారం రణస్థలం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి మాట్లాడారు. విపత్తుల సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా గజపతినగరం మరడాంలో సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మిస్తామన్నారు. జిల్లాలో రూ.3కోట్లతో విద్యుత్ మరమ్మతులు చేపడుతున్నామని విద్యుత్ శాఖ ఎస్ఈ దత్తి సత్యనారాయణ తెలిపారు.

కింజంగిలో..

వంగర: ఆదివారం మండల పరిధి కింజంగి గ్రామంలో డీడీయూజీజేవై కింద మంజూరైన రూ.1.50 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంత్రి కిమిడి కళా వెంకటరావు ప్రారంభించారు. కార్యక్రమంలో శాసనసభ మాజీ స్పీకర్ కె.ప్రతిభాభారతి తదితరులు పాల్గొన్నారు.







(Dwaraka) https://t.me/telugudailynews

2018 సాక్షి పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

మృతుని కుటుంబానికి నష్ట పరిహారం

శ్రీకాకుళం రూరల్: మండలంలోని అరసవిల్లి ఆదిత్యనగర్ కాలనీకు చెందిన అమలాపురం సింహాచలం అనే వ్యక్తిని ఇటీవల టెక్కలికి చెందిన ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మరణించాడు. దీంతో ఆ కళాశాల యాజమాన్యం మృతుడి భార్యకు రూ.4 లక్షలు నష్ట పరిహారం అందించింది. అలాగే ఖాజీపేట సర్పంచ్ ముద్దాడ సుమతి కూడా రూ.1లక్ష ఆర్థిక సాయం అందజేశారు.

సత్యసాయి ధర్మక్షేత్రంలో అన్నదానం

గార: శ్రీకూర్మం కూర్మనాథాలయ సమీపంలోని సత్యసాయి ధర్మక్షేత్రంలో ఆదివారం 300 మందికి అన్నదానం చేశారు. ప్రతి ఆదివారం దూర ప్రాంతం నుంచి వచ్చే భక్తులకు సాయి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు. స్థానికులు కేఎల్ నర్సింగరావు జ్ఞాపకార్థం ఆయన భార్య అందించిన నిధులతో అన్నదానం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో ధర్మక్షేత్రం కన్వీనర్ అంధవరపు బాలకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



















(Dwaraka) https://t.me/telugudailynews

2018 సాక్షి పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఆటో, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ ఢీ

- ఆటోలో ఉన్న ముగ్గురు మహిళలకు గాయాలు

మందస: మండలంలోని కొర్రాయిగేటు సమీపంలోని కుంటికోట అప్రోచ్ రోడ్డు వద్ద ఆదివారం తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనం, ఆటో ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురి మహిళలు గాయాలయ్యాయి. భోగాపురం నుంచి పలాస వైపు వెళ్తున్న తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ మండలంలోని పింపిడియా నుంచి జయరామచంద్రపురం వెళ్తున్న ఆటోను వెనుక నుంచి బలంగా ఢీకొంది. ఈ ఘటనలో ఆటోలో ఉన్న పింపిడియాకు చెందిన డి.పాపమ్మ, కె.బోనమ్మ, బి.కృష్ణమ్మకు గాయాలయ్యాయి. ఇదే ప్రాంతంలో ఉన్న హైవే పోలీసులు గాయపడిన వారిని పలాస ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మందస పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.


ప్రమాదంలో నుజ్జయిన తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్

కోడిపందాలపై దాడులు

సరుబుజ్జిలి: కొంద్రగూడ గ్రామంలో ఆదివారం కోడిపందాలు నిర్వహిస్తున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ బి.అశోక్‌బాబు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.2770 నగదు, ఏడు కోడిపుంజులు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వీరందరిపైనా కేసు నమోదుచేస్తున్నామని పేర్కొన్నారు. అనధికార మద్యం విక్రయాలు, పందాలు, బెట్టింగ్‌లు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ హెచ్చరించారు.

చికిత్స పొందుతూ రైతు మృతి


విశ్వనాథం(ఫైల్)

ఎచ్చెర్ల క్యాంపస్: మండలంలోని 16వ నంబరు జాతీయ రహదారిపై కేశవరావుపేట పంచాయతీ కింతలిమిల్లు సమీపంలోని పెంట్రోల్ బంకు వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన రైతు మెట్ట విశ్వనాథం(59) చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడిది దోమాం పంచాయతీ షేర్‌మహ్మద్‌పురంపేట(మెట్టపేట). ఎప్పట్లాగే గ్రామం నుంచి శ్రీకాకుళం పట్టణానికి సైకిల్‌పై కూరగాయలను తీసుకువెళ్లి తిరుగు ప్రయాణంలో వస్తుండగా పెంట్రోల్ బంకు సమీపంలో యూటర్న్ కూడలి వద్ద రోడ్డు దాటుతుండగా శ్రీకాకుళం వైపు వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన విశ్వనాథంను 108 అంబులెన్స్‌లో శ్రీకాకుళం రిమ్స్‌లో చేర్పించారు. తలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి మృతి చెందాడు. విశ్వనాథంకు భార్య రత్నాలమ్మ, కుమారులు అమ్మినాయుడు, సూర్యనారాయణ ఉన్నారు. 59 ఏళ్ల వయసులోనూ విశ్వనాథం ఆరోగ్యంగా ఉంటూ వ్యవసాయం చేసుకుంటూ బతుకు సాగిస్తుండేవాడు. ఇంతలో అకస్మాత్తుగా మృతి చెందడటంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. రిమ్స్‌లో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. ఎస్‌ఐ వై.కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


నిప్పంటుకుని మహిళకు గాయాలు

రేగిడి: కాగితాపల్లి గ్రామానికి చెందిన చొర్లంగి సంగమ్మకు ప్రమాదవశాత్తూ నిప్పంటుకోవడంతో గాయాలపాలైందని ఎస్‌ఐ జి.భాస్కరరావు ఆదివారం విలేకరులకు తెలిపారు. గత నెల 30న సాయంత్రం ఇంట్లో వంట చేస్తుండగా చీరకు నిప్పంటుకుంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సంగమ్మను కుటుంబ సభ్యులు 108 ద్వారా రాజాం సామాజిక ఆస్పత్రికి తరలించగా మెరుగైన వైద్యంకోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తీసుకెళ్లారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.















(Dwaraka) https://t.me/telugudailynews

2018 సాక్షి పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

- ముంబైలో జిల్లా వాసుల సంఘీభావ దీక్ష

శ్రీకాకుళం పాతబస్టాండ్: తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని మత్స్యకారులు చేపట్టనున్న రిలే నిరాహార దీక్షలకు ముంబైలో నివసిస్తున్న జిల్లాకు చెందిన మత్స్యకారులు సంఘీభావం తెలిపారు. ముంబై మసీదు బందరు లోని ఇండియన్ సీమెన్ హాస్టల్ బయట ఆదివారం ఉదయం సంఘీభావ దీక్ష చేపట్టారు. దీనికి ఠాణే జిల్లా శివసేన సౌత్ సెల్ కార్యాధ్యక్షుడు, తెలుగు సేవా సంస్థ చైర్మన్ నాయని జగదీశ్వర్ రావు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాల్సిందేనని డిమాండు చేశారు. మత్స్యకారులు చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి ఆయన తన మద్దతు పలికారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చాక చంద్రబాబు అనంతరం మర్చిపోయారని మత్స్యకారులు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమను ఎస్టీ జాబితాలో చేర్చకపోతే ఉద్యమం ఉద్ధతంచేస్తామని హెచ్చరించారు. శ్రీకాకుళానికి చెందిన అనేక మంది మత్స్యకారులు గత అనేక సంవత్సరాలుగా ముంబైలో ఉంటున్నారు. విశాఖతోపాటు ముఖ్యంగా శ్రీకాకుళంలో జరుగుతున్న ఆందోళనలో ప్రత్యక్షంగా పాల్గొనలేకపోయినా తమ వంతు మద్దతుగా సంఘీభావ దీక్ష చేపట్టామని అరజాల రామారావు, దుమ్ము నీలాద్రి, గరికిన రమణ, మైలపల్లి లక్ష్మణరావు, వారాది శ్రీనివాసరావు, మైలపల్లి శ్రీను, మైలపల్లి సందయ్య, పి రమణ, ఎస్ రాంబాబు, మైలపలి ధనరాజు తెలిపారు.



ముంబైలో సంఘీభావ దీక్ష చేపట్టిన జిల్లా వాసులు

10 అడుగుల కొండ చిలువ హతం

వంగర:

మండల పరిధి శ్రీహరిపురం గ్రామం సమీపంలో మడ్డువలస రిజర్వాయర్ లో పది అడుగుల కొండచిలువను మత్స్యకారులు హతమర్చారు. వేకువ జామున చేపలకు వేటకు వెళ్లే సమయంలో మత్స్యకారుల వలలో ఇది చిక్కుకుంది. రిజర్వాయర్‌లో భారీగా కొండ చిలువలు సంచరిస్తున్నాయని, ఏ క్షణాన ఏమి జరుగుతుందోనని మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు.



హతమైన భారీ కొండచిలువ

Happy New Year Greetings 2018
With Best Comliments
Andhra Organics Limited
Works : Plot No. 110 A, IDA., Pydibhimavaram, Srikakulam Dist. 532 409, Andhra Pradesh, INDIA
Ph: 08942-288291, 288215, Fax : 08942-288151

Happy New Year - 2018
With best compliments from :-
NAGARJUNA NACL
NACL Industries Limited
(formerly known as Nagarjuna Agrichem Limited)
(ISO 9001:2008; ISO 14001:2004 & OHSAS 18001:2007 Certified Company)



Manufacturer and Exporter of high quality Agrochemicals
Arinama Akkivalasa, P.O. Allinagaram, Etcherla Mandal, SRIKAKULAM - 532 403. A.P. India
Ph. : (0091 8942) 231172, 305400, 305401 Fax : 231171.
E.mail: naclpna@nagarjunaagrichem.com

With Best Compliments from:
Happy New Year -2018
AUROBINDO



AUROBINDO PHARMA LIMITED
Survey No.: 61-66, I.D.A., Pydibhimavaram(V), Ranasthalam(M)
SRIKAKULAM - DISTRICT - 532409 A.P.
Phone: 08942-288292, 288330,288331,288332,288334
Fax : 08942-288293
Email: info@aurobindo.com
Website : aurobindo.com

Happy New Year - 2018
With Best Compliments from
Sam PISTON & RINGS
SAMKRG PISTONS AND RINGS LIMITED
(AN ISO/TS 16949 Company)
Registered Office:
1-201,Divyashakti Complex, 7-1-58,Ameerpet,Hyderabad-500 016
E-mail: cmd@samkrgpistonsandrings.com
Website: www.samkrgpistonsandrings.com



నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
ఎదగనివ్వండి
పిల్లల పూర్తి బాధ్యత మాదే
(ఆలోచనా విధానం - విద్య - వసతి)
చక్కగా తీర్చిదిద్దడం
ది బెస్ట్.. కుంటికోట హాస్టల్ 600 బెడ్స్
కార్పోరేట్‌కు మించిన కరికులమ్ (అందరిని అభివృద్ధి చేసే ప్రణాళిక)
Civils // Medical // IIT - JEE // Olympiads
సరిగా చదవని పిల్లల్ని చేర్పించండి
K నారాయణ హైస్కూల్ & ఫౌండేషన్స్ - కుంటికోట
English Medium LKG to 10 th Boys & Girls



మరిన్ని ర్యాంకులు సాధించిన మా 8 మంది చిన్నారులకు, శుభాకాంక్షలు
Aakash Medical / IIT JEE Foundation - New Delhi వారు నిర్వహించిన IIT Model Test లో జిల్లా ఫస్ట్ సాధించిన
మద్ది వంశీ
(10th Class) కు అభినందనలు
గుంట శంకరరావు గుంట రోహిణి శంకర్
కరస్పాండెంట్ డైరెక్టర్
9491325884
శ్రమించడం
బరువు బాధ్యతలు మోయడం

(Dwaraka) https://t.me/telugudailynews



(Dwaraka) https://t.me/telugudailynews

Praja Sankalpa Yaatra

కొండంత ఓదార్పు



పెద్దమ్మకు ధైర్యం చెబుతున్న జగన్

పెద్ద దిక్కు నువ్వే



అవ్వ సమస్యను ఆలకిస్తూ..

సంతోషాల సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ

అన్న దీవెన



చిన్నారికి నామకరణం చేసి..
చెల్లెమ్మను ఆశీర్వదిస్తూ..



నవ సంకల్పం

నోటమాటరాని రైతులు
'పట్టు' తప్పుతున్న అన్నదాతలు
అప్పుల కుంపటిలో అక్కాచెల్లెమ్మలు
వైద్యానికి దూరమవుతున్న బడుగు జీవులు
పింఛన్ కోసం ఎదురు చూస్తున్న అవ్వాతాతలు..
కరువు నేలపై కంటికి కన్పించే దృశ్యాలు.



కొత్త ఏడాది సరికొత్తగా ఉండాలని..
సమస్యలన్నీ సమసిపోవాలని..
కర్షకుల కష్టాలు తొలగిపోవాలని..
రాజన్న కలలు నెరవేరాలని..
నవ సంకల్పంతో అడుగులేస్తున్న జగనన్నకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మూడో రోజు ఆదివారం జననేతకు తంబళ్లపల్లె నీరాజనం పలికింది.



సంఘ మిత్రల సమస్యలు వింటూ..



అన్నయ్య దీవెన : చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తున్న జగనన్న

చిట్టి తల్లికి నామకరణం



చిన్నారికి విజయమ్మ అని నామక
వైఎస్ జగన్మోహన్ రెడ్డి

కొండంత ఆసరా..



అవ్వా.. మీ వెంటే ఉంటా..

జ'గ'నానందం



జగన్‌ను చూసేందుకు మేడలెక్కిన అభిమానులు





ఆరోగ్యంపై ఆరా



కన్నీళ్లు తుడుస్తూ..

భవిష్యత్‌కు భరోసా



రాజన్న బిడ్డను చూసి ఆనందం

ఆప్యాయతకు అండ



కష్టాలు వింటూ ..

విరిసి..మురిసి

పూల బాటలో పాదయాత్ర





...కరణం చేస్తున్న



అన్నయ్యతో చెల్లెమ్మలు



నిఘా నీడ : డ్రోన్ కెమెరాలతో పరిశీలన





మహా నివాళి: వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి

ఓటేయలేదని..



'అయ్యా.. రెండేళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగింది. ఆస్పత్రికి వెళితే కాలు తీసేసినారు. తిండి కూడా లేకుండా అల్లాడతా ఉండా. పింఛన్ కోసం రెండుసార్లు జన్మభూమిలో కాగితాలిచ్చినా. ఓసారి పేరు కూడా వచ్చింది. కానీ నేను టీడీపీ వాడిని కాదని పింఛన్ ఆపేసినారు' అంటూ తంబళ్లపల్లెలోని రేణిమాకులపల్లెకు చెందిన జబ్బార్ వాపోయాడు. మీరే న్యాయం చేయాలంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభ్యర్థించాడు. రేణిమాకులపల్లెకు చెందిన 48 ఏళ్ల మహబూబ్‌బాషా మాట్లాడుతూ తనకు పుట్టిన కొన్నాళ్లకే రెండు కాళ్లూ పనిచేయడం మానేశాయని, పింఛన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు వాపోయాడు. – చిత్తూరు అర్బన్

'పట్టు'తప్పుతున్నాం!



'పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో పట్టు రైతులకు గవర్నమెంటు మంచి ఇన్‌సెంటివ్ ఇస్తా ఉండాది. మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏటా ఆరు పంటలు వేస్తా ఉండాం. ఎప్పుడూ రైతు అడిగిన ధర ఇవ్వలేదు. పట్టుగూళ్లు అమ్మితే.. కష్టం కూడా దక్కేదిలేదు. మీరు పెద్ద మనసు చేసుకుని పట్టుగూళ్లకు రూ.వంద ఇన్‌సెంటివ్ ఇస్తే మాబోటి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది..' అంటూ ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె కోళ్లబైలుకు చెందిన అక్కుల్‌రెడ్డి కోరారు. – చిత్తూరు అర్బన్

ప్రశ్నిస్తే అరెస్టులు



'అన్నా.. 18 ఏళ్లుగా వెలుగు పథకంలో పనిచేస్తున్నాం. ఇప్పుడు సంఘమిత్రలుగా ఉన్నాం. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క పనినీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రతి పల్లెకూ తిరుగుతున్నాం. కానీ మాకిచ్చేది నెలకు రూ.1,250లే. అది కూడా గ్రామ సంఘం నుంచి తీసుకోమంటా ఉండారు. కనీసం ఉద్యోగ భద్రత లేదు. దానిక్కూడా బాధ లేదు. మమ్మల్ని మనుషులుగా గుర్తిస్తేచాలు. మా డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీద్దీమన్నా.. ధర్నా చేద్దామనుకున్నా వెంటనే అరెస్టు చేసేస్తా ఉండారు. ఇదేం పద్ధతన్నా' అంటూ తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లెకు చెందిన మహిళలు ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. సంఘమిత్ర వ్యవస్థను పటిష్టం చేయాలని, నెలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలని కోరారు. – చిత్తూరు అర్బన్

బాబు మోసం



'డ్వాక్రా రుణాల మాఫీ పేరిట సీఎం చంద్రబాబు మహిళా లోకాన్ని మోసం చేశారు. ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో మూడు వేల రూపాయలిచ్చి, అదికూడా అకౌంట్లో నుంచి డ్రా చేసుకోకూడదని ఆంక్షలు పెట్టారు. పావలా వడ్డీ కూడా రద్దు చేయలేదు. వాటిపై రూ.1.5 పైసలు వడ్డీ కడుతున్నాం' అంటూ జల్లావారిపల్లెకు చెందిన గణేష్ మహిళా సంఘ సభ్యురాలు సరస్వతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు జగన్‌మోహన్ రెడ్డికి కష్టాలు తెలియజేశారు. – తంబళ్లపల్లె

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

వంశధార నిర్వాసితులకు దుప్పట్ల పంపిణీ



ఇరపాడు పునరావాస కాలనీలో నిర్వాసితులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ ధనంజయరెడ్డి

కొత్తూరు: వంశధార ప్రాజెక్టులో భాగంగా సర్వం కోల్పోయి పునరావాస కాలనీల్లో తలదాచుకుంటున్న నిర్వాసితులకు ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. చలికి తట్టుకోలేక నిర్వాసితులు పడుతున్న ఇబ్బందులపై చలించిన జిల్లా అధికార యంత్రాంగం సుమారు రూ.13 లక్షల మేర చందాలు వేసుకుని దుప్పట్లు కొనుగోలు చేశారు. వీటిని కలెక్టర్ ధనంజయరెడ్డి, జేసీ చక్రధరబాబు, ఆర్డీఓ రెడ్డి గున్నయ్య, ఎమ్మెల్యే కలమట వెంకటరమణల చేతుల మీదుగా ఇరపాడు, పాడలి, అడవికొత్తూరు నిర్వాసిత కుటుంబాలకు అందజేశారు. పక్కా ఇల్లు నిర్మించుకున్న వారికి కాకుండా పాకలు, రేకుల షెడ్లల్లో ఉన్న కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ నుంచి ఒక్కో కుటుంబానికి రెండేసి దోమతెరలు సైతం కలెక్టర్ పంపిణీ చేశారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన సాయాన్ని దశల వారీగా అందించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు తహసీల్దార్ సావిత్రి, ఎంపీడీఓ రాజేశ్వరరావు, ఆర్ఐ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

3,024 మంది బాధిత బాలలకు పునరావాసం

- బెజ్జిపురం యూత్‌క్లబ్ అధ్యక్షుడు ప్రసాదరావు



మాట్లాడుతున్న యూత్‌క్లబ్ అధ్యక్షుడు ప్రసాదరావు

లావేరు: బెజ్జిపురం యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైల్డ్‌లైన్ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో 3,024 మంది బాధిత బాలలకు పునరావాసం కల్పించామనియూత్‌క్లబ్ అధ్యక్షుడు ఎం.ప్రసాదరావు తెలిపారు. బెజ్జిపురంలోని యూత్‌క్లబ్ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం, మహిళా శిశు మంత్రిత్వశాఖ సహకారంతో బెజ్జిపురం యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో జిల్లాలోని 14 మండలాల్లో చైల్డ్‌లైన్ కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. 2011 జూలై నుంచి నేటి వరకూ 3024 మంది బాధిత బాలలను కాపాడి వారికి ప్రభుత్వ శాఖల సహకారంతో పునరావాసం కల్పించామని చెప్పారు. బాల కార్మికులను, అమ్మకాలు చేపడుతున్న శిశువులను కాపాడామని తెలిపారు. బాలల సమస్యలును ప్రాంతాల వారీగా గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని చెప్పారు. బాల కార్మిక నిషేధ చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం, బాలలపై లైంగిక దోపిడీల నిరోధక చట్టాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సమావేశంలో యూత్‌క్లబ్ కార్యదర్శి కె.వి.ధర్మారావు, కోశాధికారి నారాయణరావు, మాజీ కార్యదర్శి జి.అప్పలనాయుడు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పిచ్చికుక్కల దాడిలో దూడ మృతి



చనిపోయిన దూడ వద్ద విషాదంలో పెంపకందారుడు

టెక్కలి: మేజరు పంచాయతీ పరిధిలోని మెట్టవీధిలో బోయిన ప్రసాద్‌కు చెందిన దూడపై శనివారం అర్ధరాత్రి పిచ్చి కుక్కలు దాడి చేసి చంపేశాయి. సుమారు రూ.5 వేల విలువైన దూడ మృతి చెందడంతో పెంపకందారుడు లబోదిబోమంటున్నాడు. కాగా, టెక్కలిలో ఇటీవల కాలంలో కుక్కల బెడద అధికమైంది. పంచాయతీతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల కాలంలో పిచ్చి కుక్కలు స్వైర విహారం చేసి గొర్రెలు, దూడలను చంపేసిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఇప్పటికైనా పాలకులు స్పందించి కుక్కల నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సీపీఎస్ రద్దయ్యే వరకూ పోరాటం

- ఏపీ ఎన్‌జీఓ సంఘ రాష్ట్ర సహాధ్యక్షుడు చౌదరి పురుషోత్తమనాయుడు
- పెన్షన్ సాధన సమితి కార్యవర్గ సభ్యుల ఎన్నిక



కరపత్రం విడుదల చేస్తున్న పెన్షన్ సాధన సమితి ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్) విధానాన్ని రద్దు చేసే వరకూ పోరాడతామని ఏపీ ఎన్‌జీఓ సంఘ రాష్ట్ర సహాధ్యక్షుడు చౌదరి పురుషోత్తమనాయుడు అన్నారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్‌తో శ్రీకాకుళం జిల్లా పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకాకుళంలోని ఎన్‌జీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల విజయవాడలో సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ మిలీనియం మార్చ్ ఫాస్ట్ నిర్వహించామని చెప్పారు. అందరూ జేఏసీగా ఏర్పడి పెన్షన్ సాధన సమితిగా ఐక్య ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. జనవరి 9న నిర్వహించనున్న తాలూకా కేంద్రాల వద్ద ధర్నా, ఫిబ్రవరి 10న జిల్లా కేంద్రంలో ర్యాలీ, ధర్నా, మార్చినెలలో నిర్వహించనున్న ఛలో అసెంబ్లీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జేఏసీ చైర్మన్ హనుమంతు సాయిరాం మాట్లాడుతూ స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసి ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామన్నారు. సీపీఎస్ అంతం అయ్యే వరకూ పోరాటం కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ ఐక్య ఉద్యమం ద్వారానే విజయం సాధ్యమవుతుందన్నారు. విభజన తర్వాత కూడా ఆర్థిక మాంద్యంలో కూడా 43 శాతం ఫిట్‌మెంట్‌ను సాధించుకున్నామంటే కారణం ఐక్య ఉద్యమమేనన్నారు. ఎల్ఐసీ ప్రతినిధి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ పింఛన్ సార్వత్రిక హక్కు అని, ఆ హక్కు కోసం జరుగుతున్న పోరాటాన్ని విస్తృతం చేయాలన్నారు. ఈ అంశాన్ని రాజకీయ పార్టీల అజెండాగా తీసుకోవాలన్నారు. దీనికి సీఐటీయూ సంపూర్ణ మద్దతు ఇస్తుందని చెప్పారు. పీఆర్‌టీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బైరి అప్పారావు మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దు కోసం ఆయా సంఘాలన్నీ విడివిడిగా పోరాటాలు, ఉద్యమాలు చేశాయన్నారు. ఇపుడు ఐక్యంగా ఉద్యమించేందుకు జేఏసీగా ఏర్పడడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా జనవరి 9న పాత తాలూకా కేంద్రాలలో నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాన్ని విడుదల చేశారు.

జిల్లా స్టీరింగ్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక: పెన్షన్ సాధన సమితి జిల్లా కన్వీనర్‌గా హనుమంతు సాయిరాం, సభ్యులుగా చౌదరి రవీంద్ర(యూటీఎఫ్), కె.భానుమూర్తి (ఏపీటీఎఫ్–257), పి.రాజశేఖర్(పీఆర్‌టీయూ), టి.చలపతిరావు(ఏపీటీఎఫ్–1938), పేడాడ ప్రభాకర్ (ఎస్‌టీయూ), కె.అప్పలరాజు(డీటీఎఫ్), పి.దాలినాయుడు(హెచ్‌ఎంఎ), పి.వసంతరావు(ఎస్‌ఎల్‌టీఏ), జి.మల్లేశ్వరరావు(ఆర్‌యూపీపీ), ఎ.రామారావు(ఆప్టా), జి.రాజు(సబ్ రిజిస్ట్రార్స్ అసోసియేషన్), ఎం.అమరనాథ్(పీఆర్ ఉద్యోగుల సంఘం), జి.వీరభద్రరావు(తపాలాశాఖ), ఎం.శ్రీనివాస్(బ్యాంక్)సీపీఎస్‌యూ సంఘం నుంచి బి.పూర్ణచంద్రరావు, ఎం.శ్రీనివాసరావు, మెడికల్ హెల్త్ యూనియన్ తరపున జె.కృష్ణారావు, టి.రామకృష్ణ(ఏపీసీపీఎస్‌యూఎస్)లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పలు సంఘాల ప్రతినిధులు సన్నశెట్టి రాజశేఖర్, చల్లా శ్రీనివాసరావు, సత్యనారాయణ, రాజు, కె.పద్మావతి, హరనాథ్, జి.భాస్కరరావు, బి.శోభన్ తదితరులు పాల్గొన్నారు.

జలసిరి బోర్ల తవ్వకాలకు సహకరించండి

- రైతులను కోరిన ఐటీడీఏ పీఓ శివశంకర్



జలసరి బోరు తవ్వకాన్ని పరిశీలిస్తున్న పీఓ శివశంకర్

భామిని: కరువు నివారణకు మంజూరైన ఎన్టీఆర్ జలసిరి బోర్లు తవ్వేందుకు లబ్ధిదారులైన రైతులు సహకరించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి లోతేటి శివశంకర్ కోరారు. ఆదివారం భామిని మండలం భామిని, పెద్దదిమిలి గ్రామాల పరిధిలో పర్యటించి జలసిరి బోర్లు తీసే పద్ధతిపై రైతులతో మాట్లాడారు. భూగర్భజల శాఖాధికారులు గుర్తించిన పాయింట్లలోనే బోర్లు తీయించుకోవాలని సూచించారు. తమిళనాడు నుంచి అధునాతన రిగ్ యంత్రం తెప్పించామని, దీని ద్వారా రోజుకు ఐదు బోర్లు తీసే వీలుంటుందని వివరించారు. భామిని, సీతంపేట, కొత్తూరు మండలాల పరిధిలో 77 మంది రైతులకు జలసరి బోర్లు మంజూరైనట్లు గుర్తించామన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు కేటాయించి తీయిస్తున్న బోర్లకు రైతులు వంకలు పెట్టకుండా సహకరించాలని కోరారు. అనంతరం భామినిలోని పత్తి పొలంలో తీస్తున్న జలసిరి బోరు తవ్వకాన్ని పరిశీలించారు. ఉపాధి ఏపీఓ రేగిడి బాబూరావుతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో రైతులు ఇచ్చిన భూముల వివరాలు ఒన్–బీలలో అధిక భూములు చూపిస్తున్నట్లు వివరించారు. అందుకే జాప్యం జరుగుతోందని చెప్పారు. వీరితో పాటు వెలుగు ఏపీఎం వై.రమణ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బిడ్డిక ప్రసాద్, సహకార డైరెక్టర్ బిడ్డిక కాంతారావు, టీఏ గోవిందరావు ఉన్నారు. కాగా, పెద్దదిమిలి గిరిజన కాలనీలో తాగునీటి పథకం మంజూరు చేయాలని స్థానికులు ఐటీడీఏ పీఓ శివశంకర్‌ను కోరారు.

బస్సు ఢీకొని విద్యార్థికి గాయాలు



గాయపడిన దినేష్

పాతపట్నం: స్థానిక నీలమణి దుర్గ ఆలయం ముందు ఆదివారం ఉదయం సైకిల్‌పై వస్తున్న ఓ విద్యార్థిని ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. బూరగాంకు చెందిన ఉట్ల దినేష్ సైకిల్‌పై వస్తుండగా అదే సమయంలో ఆర్టీసీ బస్సును డ్రైవర్ స్టార్ట్ చేశారు. అప్పుడే ఎదురుగా మరో బస్సు రావడంతో విద్యార్థి తన పక్కనే ఉన్న బస్సు కిందకు వెళ్లిపోయాడు. వెంటనే డ్రైవర్ అప్రమత్తమై బస్సును నిలిపివేశాడు. ఈ ఘటనలో దినేష్‌కు కాలికి గాయాలయ్యాయి. స్థానికులు స్పందించి క్షతగాత్రున్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనపై తమకు ఎటువంటి సమాచారం అందలేదని పోలీసులు తెలిపారు.

పదోన్నతుల పోస్టింగుల్లో మరింత జాప్యం

- అధికారుల చొరవకు అడ్డుకట్ట
- రాజకీయ ప్రమేయమే కారణం!

శ్రీకాకుళం పాతబస్టాండ్:

రెవెన్యూ శాఖ ఉద్యోగుల పోస్టింగుల్లో అధికార పార్టీ జోక్యం మరోసారి బయటపడింది. పదోన్నతులు కల్పించి పోస్టింగ్ ఉత్తర్వు జారీ చేసే సమయంలో రాజకీయ జోక్యం పెచ్చుమీరడడంతో ఆదివారం పోస్టింగ్ ఉత్తర్వ్లు నిలిచిపోయాయి. అధికారుల ఎంత పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు, పదోన్నతులు చేయాలని ఆశించినా చివరకు రాజకీయ ఒత్తిళ్లే పైచేయి సాధిస్తున్నాయనడానికి తాజా ఘటనే నిదర్శనంగా నిలుస్తోంది. ఇటీవల శ్రీకాకుళం తహసీల్దారు సుధాసాగర్ బదిలీ కూడా రాజకీయ ఒత్తిడితోనే జరిగిందనేది బహిరంగ రహస్యం. ఇలా ప్రతి బదిలీ వెనుక వీరి ప్రభావం పెరుగుతోంది. తాజాగా పదోన్నతులు పోస్టింగుల్లో కూడా జిల్లాకు చెందిన మంత్రి ప్రభావంతో రేగిడి ఆర్ఐ బదిలీ నిలుపుదలకు, పలాస ఎమ్మెల్యే ఒత్తిడితో మందస ఆర్ఐ నిలుపుదలకు, శ్రీకాకుళం ఎమ్మెల్యే, ఇతర నాయకుల ప్రోద్బలంతో శ్రీకాకుళం ఆర్ఐ బదిలీ నిలుపుదల చేయాలని సిఫారసులు చేసినట్టు తెలిసింది. దీంతో నూతన సంవత్సరం నాడు అందాల్సిన పోస్టింగ్ ఉత్తర్వులు నిలిచిపోయాయి.

జాబితాలు సిద్ధం చేసినా..

రెవెన్యూ శాఖలో 72 మందికి పది రోజుల కిందట వివిధ కేడర్లలో పదోన్నతులు కల్పించారు. సీనియారిటీ ఆధారంగా 21 మంది డీటీలు, 16 మంది సీనియర్ అసిస్టెంట్లు, తొమ్మిది మంది ఆర్ఐ, జూనియర్ అసిస్టెంట్లు, ఇద్దరు రికార్డు అసిస్టెంట్లు, 15 మంది వీఆర్ఓలు, తొమ్మిది మంది అటెండర్లకు పదోన్నతులు కల్పించారు. పది రోజుల క్రితం కలెక్టర్ ఈ ఉత్తర్వులు జారీ చేశారు. 2018 నూతన సంవత్సరం సందర్భంగా వీరందరికి పదోన్నతుల పోస్టింగ్ ఇవ్వాలని అధికార యంత్రాంగా రెండు రోజులుగా కసరత్తు చేసి జాబితాలు రూపొందించింది.

ఈ జాబితాలో ప్రధానంగా ఆర్ఐ కేడరులో రాజకీయ జోక్యం పెరిగిపోవడంతో అధికారుల ప్రయత్నాలు తాత్కాలికంగా నిలిచాయి. వాస్తవానికి రెండేళ్లు పాటు ఆర్ఐగా చేసిన వారు బదిలీ కావాలి. అయితే కొంతమంది ఈ కేడరులో ఏళ్ల తరబడి ఉండిపోతుండటంతో సమస్య తలెత్తుతోంది. రేగిడి అమదాలవలస ఆర్ఐ సుమారుగా ఎనిమిదేళ్లుగా అక్కడే పని చేస్తున్నారు. అక్కడ తహసీల్దార్, ఇతర అధి కారుల పాత్ర నామమాత్రమేనని ఇప్పటికే పలు మార్లు కలెక్టరుకు ఫిర్యాదులు అందాయి. సదరు ఆర్ఐను నాలుగు సార్లు బదిలీ చేసినా మంత్రి అండతో ఆ బదిలీ ని నిలుపుదల చేసుకున్నారు. దీంతో అక్రమాలు సైతం పెరిగాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మందస, శ్రీకాకుళంలోనూ దాదాపు ఇదే పరిస్థితి నెలకొంది.

2018 సాక్షి పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

రూ.2.8 కోట్లతో పోలీస్‌స్టేషన్‌ల ఆధునికీకరణ



మాట్లాడుతున్న డీఈఈ సాయిబాబు

పాతపట్నం: జిల్లాలో ఉన్న పలు పోలీస్‌స్టేషన్‌ల ఆధునికీకరణ పనులు చేపడతున్నట్లు రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ డీఈఈ బి.ఎస్.ఎస్.ఆర్.కె.సాయిబాబు తెలిపారు. స్థానిక కోర్టు కూడలిలో పశు వైద్యశాల భవనాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఇందులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. టెక్కలి, ఆమదాలవలస పోలీస్‌స్టేషన్‌లకు రూ.2.8కోట్లు నిధులు మంజురయ్యాయని, టెక్కలి పోలీస్‌స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. సోంపేట, రాగోలు, కళింగపట్నం, వీరఘట్టంలో పశువైద్యశాల భవనాలకు రూ.90లక్షలు మంజూరయ్యాయని, త్వరలో నిర్మాణాలు చేపడతామని పేర్కొన్నారు. నరసన్నపేట, రణస్థలంలో రూ.4కోట్ల శాప్ నిధులతో రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో మినీ స్టేడియాలు నిర్మిస్తున్నామని వివరించారు. పాత్రునివలస స్టేడియం పనులకు రూ.6కోట్లు నిధులు విడుదలయ్యాయని అన్నారు. ఆయనతో పాటు ఏఈ టి.కోదండరామ్ ఉన్నారు.

మీడియా క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

రాజాం: నైతిక విలువలతో కూడిన ప్రసారమాధ్యమాలను ప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. పట్టణంలో ఆదివారం మీడియా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాజాం టౌన్ కన్వీనర్ పి.శ్రీనివాసరావు, రాజాం రూరల్ కన్వీనర్ ఎల్.రాజగోపాలనాయుడు, వంగర మండల కన్వీనర్ కె.సుదర్శనరావు, పట్టణ యూత్ కన్వీనర్ వి.విజయ్‌కుమార్, రూరల్ యూత్ కన్వీనర్ బి.నర్సింహులు, పార్టీ నాయకులు వి.చిన్నంనాయుడు, జయరాం, కృష్ణ, తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పథంలో పయనించాలి

శ్రీకాకుళం అర్బన్: జిల్లా ప్రజలకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. 2018లో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందనుందని తెలిపారు. 2017 సంవత్సరంలో ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో జిల్లా అభివృద్ధి పథంలో పయనించిందని, ఇదే స్ఫూర్తితో 2018 లో కూడా జిల్లా ప్రజలకు మరింత శుభాలు కలగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర మంత్రి కళావెంకటరావు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో మరింత అభివృద్ధి పథంలో పయనించాలని విప్ కూన రవికుమార్ కోరారు. 2018లో అభివృద్ధి బాటలో నడిచేందుకు అధికారులు ముందుకు రావాలని కలెక్టర్ కె.ధనంజయరెడ్డి పిలుపునిచ్చారు. ప్రజలంతా సంతోషాలతో ఉండాలని కోరారు.

విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు నూతన సంవత్సరం & సంక్రాంతి శుభాకాంక్షలు.
అధునాతన సౌకర్యాలతో అత్యుత్తమ విద్యను అందిస్తున్న విద్యాసంస్థ.
అభ్యుదయ డిగ్రీ కళాశాల
ఫారెస్ట్ ఆఫీస్ వెనుక, డే & నైట్ జంక్షన్, శ్రీకాకుళం.
ఫోన్: 08942-227228, సెల్: 9849868434
B.Sc : MPC, MPCs, BZC
B.Com : Regular B.A. : H.E.P & H.P.T.
గీతమ్ డీమ్డ్ యూనివర్శిటీ వారి దూర విద్యా కేంద్రం కలదు
B.A., B.Com., M.A., M.Com., M.B.A.

2018 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
సింగిల్‌మేన్ ఆధ్వర్యంలో నేటికి 20సం॥ పూర్తి చేసిన
SSR
DEGREE & PG COLLEGE
(Affiliated to Dr. B.R.Ambedkar University, Etcherla)
Near RTC కాంప్లెక్స్, శ్రీకాకుళం - 532 001
Phone: 08942-227235, 9703779230, 9290163952,
జిల్లాలో 1
B.A. HEP
B.Sc. MPC, MPCs, CBZ, Biotech
B.Com., Computers
B.Ed. Professional Course
M.Sc. Organic Chemistry
D.Ed. Professional Course
మా విద్యార్థిని, విద్యార్థులకు డిగ్రీతోపాటుగా బ్యాంకింగ్, SSC, RRB, గ్రూప్-4 మరియు కానిస్టేబుల్ మొదలగు కేంద్ర రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఉద్యోగములకు మా కాలేజీనందు ఉచితముగా కోచింగ్ ఇవ్వబడును.
క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించబడును.
SC, ST, BC మరియు EBC విద్యార్థులకు FREE ఎడ్యుకేషన్

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు...
శాంతి హాస్పిటల్స్
రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం. ఫోన్: 08942-220437, 221166
ఉత్తరాంధ్ర ప్రజలకు శుభవార్త
అత్యున్నత శస్త్ర చికిత్సానైపుణ్యత, విశిష్ట విద్యాభ్యాసాల కలయికతో విశాఖపట్నం CARE Hospitals లో విశిష్టసేవలందిస్తున్న డా॥ కింజరాపు రవిశంకర్ గారికి శుభాభినందనలు...
సర్జికల్ గ్యాస్ట్రో ఎంటిరోలజీ మరియు లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ మేళవింపుతో ఉత్తరాంధ్రలోనే ఏకైక వైద్యునిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించిన డా॥ కింజరాపు రవిశంకర్ గారి వైద్యసేవలు పొందగలరని ఆశిస్తున్నాం.
సంప్రదించు రోజులు
SANTHI HOSPITALS- శ్రీకాకుళం. ఆదివారం
CARE HOSPITALS- విశాఖపట్నం సోమవారం నుండి శనివారం వరకు
కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటిరోలజిస్ట్ లివర్ - పాంక్రియాటిక్-బిలియరీ సర్జన్ & లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్, CARE Hospitals వైజాగ్
Cont: 9948098194,
Email ID:drravishankar9@gmail.com
డా॥ కింజరాపు రవిశంకర్
MS, DNB, FAIS, FLT
★ MBBS: ఆంధ్రామెడికల్ కాలేజ్, విశాఖపట్నం.
★ MS (జనరల్ సర్జరీ) ఉస్మానియా మెడికల్ కాలేజ్, Hyd
★ DNB (సర్జికల్ గ్యాస్ట్రో ఎంటిరోలజీ) ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటిరోలజీ, Hyd.
★ FLT: ఫెలోషిప్ ఇన్ హెచ్.పి.బి. & లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్, ఇంద్రప్రస్థ అపోలో, న్యూఢిల్లీ.
★ Ex. కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటిరోలజిస్ట్ ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటిరోలజీ, Hyd.
★ FAIS: ఫెల్లో అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ సర్జన్స్
డా॥ కింజరాపు అమ్మన్నాయుడు MS
జనరల్ సర్జన్, శ్రీకాకుళం
డా॥ కింజరాపు ప్రశాంతి
DGO., DNB(OBG)
Consultant Gynaecologist & Obstetrician
Infertility Specialist

2018 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
★ Building Plans & Industrial Plans
★ Approvals & Estimations
★ Contracts (All type of building works)
★ Approved Valuer
బూర్లె సత్యనారాయణ
M.Tech, Civil.,(Structural) B.L.
Regd Contractors & Consulting Engineer
SATYA SAI CONSTRUCTIONS
(Builder & Valuer)
BMPS up stairs, New Colony, Near Diamond Park
SRIKAKULAM. Cell: 9849017375

2018
సాయినాథ్ గోల్డ్ A/c
బంగారం, వెండి నగల వ్యాపారం
జి.టి.రోడ్, రాజమండ్రి కటపీస్ సెంటర్ ప్రక్కన, శ్రీకాకుళం. ఫోన్: 08942-225566
టి.వి.సాగర్
BIS HALL MARK 916 KDM

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో... 2018
SJ ఆనందసాయి జ్యూయలర్స్ A/c
బంగారం, వెండి నగల వ్యాపారం
పెద్రోమాక్స్ వీధి, కిల్లాన కాంప్లెక్స్, శ్రీకాకుళం. సెల్: 9441095955.
ఫోన్: 08942-227345
మా ప్రత్యేకత : 91.6 KDM
బంగారు ఆభరణాలు తయారీ మా ప్రత్యేకత
ప్రొ॥ కిల్లాన తిరుమలరావు (రమణ) S/o సూర్యారావు

నూతన సంవత్సర శుభాకాంక్షలు
A/c కళ్యాణ మండపం లాంగ్ లీజుకు ఇవ్వబడును
శ్రీకాకుళం పట్టణ నడిబొడ్డున సకల సదుపాయాలతో 1st ఫ్లోర్ A/c, 2nd Floor డైనింగ్ మరియు Lift సదుపాయంతో కలదు.
లాంగ్ లీజుకు కావలసిన వారు వెంటనే సంప్రదించగలరు.
2018 జనవరి నుండి మ్యారేజ్ బుకింగ్ ప్రారంభమైనవి.
విశ్వసాయి కళ్యాణ మండపం, A/c
80 Feet రోడ్, పసాదమిల్లు జంక్షన్, శ్రీకాకుళం
Contact: 9440195951
పేర్ల కృష్ణారావు & సన్స్
బంగారం, వెండి నగల వ్యాపారం
కొల్లావారి వీధి, శ్రీకాకుళం.
పేర్ల ఉమాశంకర్

2018 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
కస్టమర్లకు,మిత్రులకు,శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ...
వీరూ నాయక్
M.V.A.
ఇంటీరియర్ డిజైనర్
Line
Interiors & Architects
న్యూకాలనీ, శ్రీకాకుళం, ఫోన్: 08942-225789, సెల్: 7893646789
• Interior Designing
• Elevation Designing
• Landscape Designing
• Moral Designing
• Commercial Shop- Theaters Designing
• Civil Engineering
• Renovation Designing
• Sculpture Designing
• Office-Showroom Designing

మా విలువైన ప్రియతమ కస్టమర్ దేవుళ్ళకు, మార్కెటింగ్ సిబ్బందికి, ఆఫీస్ సిబ్బందికి, రైతు సోదరులకు, ప్రజాప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు, ఆనధికారులకు, జిల్లా ప్రజానీకానికి అందరికీ నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
ఇల్లు స్థలాలు- ఇల్లు కట్టుకొనేందుకు
2 సెంట్లు ప్రారంభ ధర 3 లక్షల నుండి
వివిధ ప్రాంతాలలో కలవు. సంప్రదించండి
ADITHYA SRINIVAS
Regd.152/2014
Consultancy
4 th Line, Near Arts College Road,
Santhi Nagar Colony, SRIKAKULAM.
9398489400,9652737326

2018
నూతన సంవత్సర శుభాకాంక్షలు
STJ
మా కస్టమర్ దేవుళ్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
సాయితేజ జ్యూయలరీస్ A/c
పెట్రోమాక్స్‌వీధి,శ్రీకాకుళం
సెల్: 9959439859
94407 45122
బంగారం, వెండి నగల వ్యాపారం
91.6 KDM
బంగారు ఆభరణముల తయారీ మా ప్రత్యేకత
ప్రొ॥ గురుగుబెల్లి నారాయణరావు

(Dwaraka) https://t.me/telugudailynews

2018 సాక్షి పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

(Dwaraka) https://t.me/telugudailynews

'సమాజసేవలో మహేష్‌బాబు సేవాసమితి'

శ్రీకాకుళం అర్బన్: మహేష్‌బాబు సేవా సమితి సేవల్లో ముందు ఉంటుందని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. మహేష్‌బాబు సేవాసమితి జిల్లా అధ్యక్షుడు ఉంకిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలోని కలెక్టరేట్ వద్దనున్న అనురాగ నిలయంలోని 43మంది చిన్నారులకు ఆదివారం రూ.40వేలు విలువ చేసే దుస్తులను పంపిణీ చేశారు. అలాగే జనవరి 1వ తేదీన నలుగురు చిన్నారుల పుట్టినరోజును పురస్కరించుకుని ఎంపీ రామ్మోహన్‌నాయుడు వారితో కేక్‌ను కట్ చేయించారు. అభిమానుల సేవా నిరతిని పలువురు మెచ్చుకున్నారు.

ఆదిత్యునికి రెండున్నర కిలోల వెండి వస్తువుల వితరణ

అరసవల్లి: అరసవల్లి ఆలయానికి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై ఈఓ శ్యామలాదేవి ఆనందం వ్యక్తం చేశారు. ఆలయంలోని అభివృద్ధి పనులకు ఈ విరాళాలు ఉపయోగపడుతున్నాయని ఆమె తెలిపారు. తాజాగా నగరానికి చెందిన సన్ సిల్వర్ పార్క్ అధినేత వైశ్యరాజు గోవిందరాజు కుటుంబసభ్యులు 2 కిలోల 450 గ్రాముల వెండి పాత్రలను (పళ్లాలు) ఆలయ ఈఓ శ్యామలాదేవికి ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో నవగ్రహ మండప నిర్మాత సాయి కమ్యూనికేషన్స్ అధినేత చౌదరి తదితరులు పాల్గొన్నారు.


రెండు కిలోల వెండి పాత్రలను ఈఓకు అందజేస్తున్న దాతలు

'జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి'

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లాలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి నాయకులు, పోలింగ్ బూత్ సిబ్బంది కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా స్థాయి మహాసభ కోఆర్డినేటర్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి సన్యాసిరాజు పిలుపునిచ్చారు. ఆదివారం శ్రీకాకుళం పార్టీ కార్యాలయానికి వచ్చిన ఆయన పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి సూచనలు ఇచ్చారు.

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
2018
డా॥ శ్రీనివాస్ పట్నాయిక్
సెల్: 9440001888
జిల్లాలో ప్రప్రథమ ఫిజియోథెరపీ హాస్పిటల్
స్థాపితం: 1995
బెస్ట్ శ్రీకాకుళం ఫిజియోకేర్

సిటిజన్ ఫోరం అధ్యక్షులుగా మురళీమోహన్

శ్రీకాకుళం: శ్రీకాకుళం సిటిజన్ ఫోరం అధ్యక్షులుగా సీనియర్ న్యాయవాది యెరుకోల మురళీమోహన్‌ను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఓ అతిథి గృహంలో సిటిజన్ ఫోరం సర్వసభ్య సమావేశం బరాటం కామేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.

ఎన్నికల అధికారిగా నటుకుల మోహన్ వ్యవహరించారు. ఫోరం ప్రధాన కార్యదర్శిగా పంచాది పాపారావు, ట్రెజరర్‌గా నటుకుల మోహన్, కార్యదర్శిగా జి.నర్శునాయుడులు ఎన్నికయ్యారు.

'ఆర్టీసీ కార్మికులకు హయ్యర్ పెన్షన్ అమలు చేయాలి'

శ్రీకాకుళం అర్బన్: ఏపీఎస్ ఆర్టీసీలో పనిచేస్తున్న కార్మికులకు హయ్యర్ పెన్షన్‌ను అమలు చేయాలని ఆర్టీసీ గుర్తింపు సంఘం అయిన ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఆర్టీసీలో దాదాపు 30 ఏళ్లకు పైబడి పని చేసి రిటైర్ అయిన కార్మికులకు పీఎఫ్ పెన్షన్ రూ.450 నుంచి గరిష్టంగా రూ.2,800కు మించి రావడం లేదన్నారు. దాని వల్ల రవాణా రంగంలో అనునిత్యం పనిచేసిన కార్మికుల కుటుంబాలకు పెన్షన్ సదుపాయం లేక దాదాపు 60వేల మంది కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సుప్రీం కోర్టు కూడా దీనిపై అనుకూలంగా తీర్పునిచ్చిందని పేర్కొన్నారు.

ఆర్టీసీ కార్మికులకు జరుగుతున్న నష్టంపై గుర్తింపు యూనియన్‌గా కేంద్ర కార్మికశాఖామాత్యులు సంతోష్‌కుమార్ గంగ్వార్, పీఎఫ్ బోర్డు డైరక్టర్స్ 21మంది సభ్యులకు, వివిధ రాష్ట్ర బోర్డు సభ్యులకు సుప్రీంకోర్టు ఆర్డర్స్ ప్రకారం ప్రత్యేక ట్రస్ట్‌లకు కూడా హయ్యర్ పెన్షన్ అమలు చేసే విధంగా బోర్డు నిర్ణయం తీసుకుని పెన్షన్ లేని వేలాది ఆర్టీసీ కార్మికులకు ఆర్థిక వెసులుబాటు కల్పించాలని కోరారు.

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
Ch. Brahmara Shankar Beauty Therapist 9291505604
Honey Beauty SPA
కన్యకాపరమేశ్వరి గుడి దరి, చిన్నబజార్, శ్రీకాకుళం
అద్భుత డిస్కౌంట్ ఆఫర్స్
రూ॥ 799 మాత్రమే | రూ॥ 1499 మాత్రమే
రూ॥ 499 మాత్రమే | స్కిన్ ట్రీట్‌మెంట్స్‌పై 20% డిస్కౌంట్
బ్రైడల్ మేకప్: 3000/- మాత్రమే
టైమింగ్స్: ఉ॥ 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు

ఏఆర్ కానిస్టేబుళ్ల వీరంగం

శ్రీకాకుళం రూరల్: కొత్త ఏడాది వేడుకలు మొదలు కావడానికి ముందు శ్రీకాకుళంలో ఇద్దరు ఏఆర్ కానిస్టేబుళ్లు వీరంగం వేశారు. ఎలాంటి కారణం లేకుండా ఓ వ్యాపారిపై దాడికి దిగారు. స్థానిక కిమ్స్ ఆస్పత్రి సమీపంలో చికెన్‌షాపు వ్యాపారం చేస్తున్న భాస్కరరావు అనే వ్యక్తి ఆదివారం రాత్రి తన షాపు క్లోజ్ చేసి బైక్‌పై బయల్దేరాడు. బైక్ రివర్స్ చేయగా అక్కడే విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఏఆర్ కానిస్టేబుళ్లు బలవంతంగా ఆ వాహనాన్ని ఆపి వ్యాపారిపై దాడికి దిగారు. దీన్ని చూసిన స్థానికులు కానిస్టేబుళ్లను ప్రశ్నించగా వారి వాహనాల తాళాలు లాక్కునేందుకు ప్రయత్నించారు.

దీనిపై బాధితుడు భాస్కరరావు మాట్లాడుతూ తాను రెండు వైపులా చూసుకుం టూనే వాహనంతో టర్నింగ్ చేయబోయానని ఇంతలో కానిస్టేబుళ్లు వచ్చి ఇష్టానుసారంగా చెంప దెబ్బలు కొట్టారని ఆవేదన వ్యక్తం చేశా రు. తప్పు చేస్తే ఫైన్ రాయాలి గానీ దాడికి దిగడం సరికాదని అన్నారు. ఈ విషయంపై పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యా దు చేస్తానని తెలిపారు.

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
నూతనంగా ప్రారంభించబడిన 2018
దక్షయ గ్రానైట్స్, మార్బుల్స్ & టైల్స్
రాతిపై అక్షరములు చెక్కబడును
సరస్వతి మహల్ ఎదురుగా, శ్రీకాకుళం
ప్రొ: వాన అప్పన్న, సెల్: 9490762553, 8897256607

2018 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
శ్రీ సూర్య జ్యూయలర్స్ A/c
బంగారం, వెండి నగల వ్యాపారం
పెట్రోమాక్స్‌వీధి, శ్రీకాకుళం
91.6 KDM బంగారు ఆభరణాలు మీకు నచ్చే రీతిలో రడీగా తయారుచేసి ఇవ్వబడును.
అంపోలు అర్జునరావు
సెల్: 9440828356

Wish you Happy New Year 2018
DIGITAL SYSTEMS
Opp: Kamal Vilekar Dental Hospital, China Bazar, SRIKAKULAM - 532 001
Weighing Machines, Cash Machines, Billing Machines
Authorised dealers for: Essae (Electronic Scales) MAXSELL (Cash Counting Machines)
Licenced by Dept. of Legal Metrology (W&M), Govt.of A.P.
Pro. V.V. Sridhar Cell: 9848222118, 9246631418

ఉపాధ్యాయులు సమాజానికి మార్గనిర్దేశకులు

శ్రీకాకుళం రూరల్: ఉపాధ్యాయులు సమాజానికి మార్గ నిర్దేశకులని జిల్లా తెలగ సంక్షేమ సంఘం అధ్యక్షులు ద్వారపు అజిత్‌కుమార్ అన్నారు. స్థానిక కార్యాలయంలో ఆదివారం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మణిపాత్రుని నాగేశ్వరరావుకు శత సన్మానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులను సంపూర్ణ వ్యక్తిత్వం గల వ్యక్తులుగా తీర్చిదిద్దడంలో మణిపాత్రుని సేవలు మరువలేనివన్నారు.

ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంల సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ

శ్రీకాకుళం: శ్రీకాకుళం జిల్లా ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంల సంఘ 2018 క్యాలెండర్‌ను ప్రభుత్వ విప్ కూన రవికుమార్ ఆదివారం ఆవిష్కరించారు. ఆదివారం ఆయన క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బలివాడ ధనుంజయరావు, సభ్యులు ఎస్.ప్రసాధరావు, బొంగు సత్యనారాయణ, టి.రమేష్, ఇ.గణపతి, భరత్‌చరణ్, బాలకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పోర్టు కళింగపట్నంలో మేలుకొలుపులు

గార: పోర్టు కళింగపట్నంలో 61 ఏళ్ల కిందట మొదలైన మేలుకొలుపులు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. పోర్టు కళింగపట్నంలోని శ్రీ సీతారామ అనాథ సేవా సంఘం సభ్యులు భక్తితో మేలుకొలుపు కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం వేకువన స్థానిక సర్పంచ్ ఇంటి వద్ద జ్యోతి వెలిగించి మేలుకొలుపు ప్రారంభించారు. 1956 సంవత్సరంలో మైలపల్లి లక్ష్మయ్య, మైలపల్లి సత్యరాజులు స్నేహితులు ఏర్పాటుచేసిన ఈ సంఘం స్థాపించిన నాటి నుంచి ఏటా ధనుర్మాసంలో మేలుకొలుపులు నిర్వహిస్తూనే ఉన్నారు.

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
2018
సెల్: 9949291167, 7396564617
శ్రీ సాయి మణికంఠ
రాయల్ ఫ్యామిలీ రెస్టారెంట్ & ధాబా
శ్రీ వెంకట శివాని పెట్రోల్ బంక్ వెనుక, కొత్తరోడ్ దగ్గర, శ్రీకాకుళం
500 రూ॥ పైగా కొనుగోలుపై డోర్ డెలివరీ సదుపాయం కలదు.

B. Yerranna Chairman
WELCOME
సుస్వాగతం
SRI BUDDHA SCHOOL
(Recog. by Govt. A.P) Nursery to X (E.M)
Port Calingapatnam. Ph. 08942 - 289069

2018 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు 2018
విశాఖ స్కూల్
Nursery to Xth E.M.
08942 - 220464
బాలబాలికలకు వేర్వేరు హాస్టల్ వసతి కలదు
బస్ సౌకర్యం కలదు
అడ్మిషన్లు జరుగుచున్నవి
9440112588
8985623169
ADMISSIONS ARE OPEN
Delhi Based
Now in our Srikakulam
BACHPAN a play school
1000+ Schools Nationwide
ISO 9001:2008 Certified

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో
ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబర్లు
9705444216
8374933141
టోల్ ఫ్రీ నెం. 1800 270 1083 (7AM to 8 PM)

2018 సాక్షి పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

‘ప్రతి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలి’

శ్రీకాకుళం అర్బన్: నూతన సంవత్సరం సందర్భంగా జిల్లాలోని ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలు కొత్త సంవత్సరంలో అభివృద్ధి చెందాలని, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కొత్త సంవత్సరంలో సరికొత్త నిర్ణయాలు తీసుకుని విజయపథంలో పయనించాలని కోరారు. అందరికీ మంచే జరగాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో–ఆర్డినేటర్ ధర్మాన ప్రసాదరావు, పార్టీ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు తమ్మినేని సీతారాం, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి శాంతి, పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు ధర్మాన కృష్ణదాస్, పాలవలస రాజశేఖరం, పార్టీ ఎమ్మెల్యేలు విశ్వాసరాయి కళావతి, కంబాల జోగులు, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలు గొర్లె కిరణ్, పేరాడ తిలక్, సీదిరి అప్పలరాజు, నర్తు రామారావు ఉన్నారు.

ఇచ్ఛాపురంలోనే ముఖ్యమంత్రి బహిరంగ సభ

ఇచ్ఛాపురంలో: జనవరి 4న ముఖ్యమంత్రి బహిరంగ సభను ఇచ్ఛాపురంలోనే నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ కె.ధనంజయరెడ్డి, ఎస్పీ త్రివిక్రమ వర్మ తెలిపారు. వారు ఆదివారం స్థానిక జీజే కాలేజీ మైదానంను పరిశీలించారు. ఇచ్ఛాపురంలోని జీజే కాలేజీ మైదానం బహిరంగ సభకు అనుకూలంగా ఉందని తెలిపారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు...
2018
ప్రజాప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ...
టెక్కలి రైస్ మిల్లర్స్ అసోసియేషన్
టెక్కలి

‘నిర్వాసితులపై ప్రభుత్వ తీరుకు నిరసనగా వేడుకలకు దూరం’

ఎల్.ఎన్.పేట: వంశధార జలాశయం నిర్మాణం కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసితులు ఇబ్బందులు పడుతున్నందున ఈ ఏడాది నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి శాంతి ఆదివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పునరావాస కాలనీల్లో పాకలు వేసుకుని చలికి వణుకుతూ జీవనం సాగిస్తున్నారని, వారి బాధలను పట్టించుకోకుండా స్థానిక ఎమ్మెల్యే కలమట వెంకటరమణ నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోవడం బాధాకరమని పేర్కొన్నారు. నిర్వాసితులంతా శాశ్వత భవనాలు కట్టుకుని సంతోషంగా ఉన్నప్పుడే సంబరాలు చేసుకుందామని తెలిపారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు
మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, నూతన సంవత్సర శుభాకాంక్షలు
ఎం.యల్. ఆటో స్పేర్స్
పెద్దపాడు రోడ్, శ్రీకాకుళం
ప్రొ. ఎం. ఎల్. రమణ
సెల్: 9440529226

‘కమలం’లో ప్రొటోకాల్ రచ్చ

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లాలో బీజేపీ గ్రూపు రాజకీయాలు తారస్థాయికి చేరుకున్నాయి. ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి సన్యాసిరాజు సమావేశం నుంచి బయటకు వెళ్లిన తక్షణం ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. ఈ వివాదానికి ఆజ్యంగా ప్రొటోకాల్‌ను తీసుకున్నారు. దీంతో జిల్లాలో ఉన్న గ్రూపు రాజకీయాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. ఈ నెలాఖర్లో జరగనున్న జిల్లా బీజేపీ మహాసభ గురించి చర్చించేందుకు విజయనగరం జిల్లాకు చెందిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకపాటి సన్యాసిరాజు జిల్లాకు హాజరైన సందర్భంగా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నాయకులతోపాటు నగర శాఖ నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రొటోకాల్ పాటించలేదని కొందరు నాయకులు గుర్రుమన్నారు. నగరశాఖ కమిటీ సభ్యులకు ఇచ్చిన విలువ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఉన్నవారికి, జిల్లా కమిటీ సభ్యులకు ఇవ్వడం లేదని బాహాటంగా విమర్శలు గుప్పించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శవ్వాన ఉమామహేశ్వరి, జిల్లా పార్టీ అధ్యక్షులు కోటగిరి నారాయణ రావు, కార్యదర్శి శవ్వాన వెంకటేశ్వరరావు, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి గొద్దు భాగ్యలక్ష్మి తదితరులు రాష్ట్ర కార్యదర్శి పైడి వేణుగోపాలం, కిసాన్ మోర్చా అధ్యక్షుడు పూడి తిరుపతి రావులను నిలదీశారు. దీంతో వేణుగోపాల్ ఫైరయ్యారు. అడపాదడపా సమావేశాలకు వచ్చేవారికి, పార్టీ కార్యాలయానికి రానివారికి ఎలా చెబుతామని ఆయన ఎదురు ప్రశ్నించడంతో రచ్చ మొదలైంది. పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం శిలాఫలకంలో, కార్యాలయ బిల్డింగ్ కమిటీలో పక్షపాతం చూపించారని, జిల్లా పార్టీ అధ్యక్షునికి, ప్రధాన కార్యదర్శికి ఇచ్చిన విలువేదని ఉమామహేశ్వరి నిలదీశారు. జిల్లాలో పార్టీ ఉనికే లేని సమయంలో ఈ విభేదాలు ముక్కున వేలేసుకునేలా ఉన్నాయని రాజకీయ వేత్తలు అంటున్నారు.

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
ESTD 1986
డివైన్ టైలర్స్ & క్లాత్ షోరూమ్
జంట్స్ & లేడీస్ స్పెషలిస్ట్
శ్రీకాకుళం
Master: E.APPA RAO, Ph: 229997

ప్రొ: యస్. శ్రీరామమూర్తి
ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
2018 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
సత్యవరపు సూర్యనారాయణమూర్తి సన్స్
S.S.N.M.జ్యూయలరీ
బంగారం, వెండి నగల వ్యాపారం
చౌకబజార్, శ్రీకాకుళం
సెల్: 8125419905, ఫోన్: 08942 - 222750 (S), 225450 (R)

2018 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ప్రజా ప్రతినిధులకు అధికారులకు, మిత్రులకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, నూతన సంవత్సర శుభాకాంక్షలు
రాష్ట్రమంత్రివర్యులు
ఎంపీ, శ్రీకాకుళం
బెండి రజని
నాగభూషణరావు
సర్పంచ్
సీతాపురం, టెక్కలి

టెట్‌పై సర్కారు తికమక

శ్రీకాకుళం: నిరుద్యోగుల్లో చంద్రబాబు ప్రభుత్వం గందరగోళం సృష్టిస్తోంది. పూటకో నిబంధన మార్చుతూ వారి జీవితాలతో ఆటలాడుకుంటోంది. 2014 ఎన్నికల సమయంలో టెట్ రద్దు చేస్తామని చెప్పిన చంద్రబాబు ఆ తర్వాత నిర్వహించిన డీఎస్సీలో టెట్‌ను ప్రవేశపెట్టారు. ఈసారి టెట్, డీఎస్సీ వేర్వేరుగా నిర్వహిస్తామని తేదీలు కూడా ప్రకటించి మళ్లీ మూడు వారాలు వాయిదా వేశారు. ఇలా రోజుకో రకంగా ప్రభుత్వం ప్రకటనలు విడుదల చేస్తుండడంతో నిరుద్యోగులు ప్రిపరేషన్‌పై దృష్టి సారించలేకపోతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2011, 2012, 2013లలో మూడుసార్లు టెట్ నిర్వహించారు. 2011లో టెట్ రాసి అర్హత సాధించిన వారికి మాత్రమే మార్కుల జాబితాలు అందాయి. మిగతా రెండుసార్లు రాసినా ఏ ఒక్కరికీ మార్కుల జాబితాలు రాలేదు. వీటికి సంబంధించిన వివరాలను సైతం ఆన్‌లైన్‌లో పెట్టకపోవడంతో గతంలో టెట్ రాసి, అర్హత సాధించిన వారు ఇబ్బంది పడుతున్నారు. వీరు మరోసారి టెట్ రాసి మార్కులు పెంచుకోవాలంటే గత టెట్ హాల్ టికెట్ నంబరు, మార్కులను ఇప్పటి దరఖాస్తులో పొందుపరచాలి. ఈ అవకాశం లేకుండా ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం కావడంతో నాటు అర్హత సాధించిన వారు ఆందోళన చెందుతున్నారు. టెట్ అర్హతపై కూడా ఇంకా అయోమయం కొనసాగుతోంది. ఈ సారి ఫిబ్రవరి 5వ తేదీ నుంచి 15వ తేదీ మధ్యలో ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించనున్నారు. డీఎడ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు కూడా డీఎస్సీలో అవకాశం కల్పిస్తామని ఇటీవల మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రకటించారు.

వీరు డీఎస్సీకి అర్హులు కావాలంటే ముందుగా టెట్‌లో అర్హత సాధించాలి. ఈ కారణంతోపాటు సిలబస్ అధికంగా ఉండడం వల్ల పరీక్షల గడువు పెంచాలని వచ్చిన వినతుల మేరకు ప్రభుత్వం టెట్ పరీక్షలు వాయిదా వేశారని విద్యావేత్తలు చెబుతున్నారు.

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
Happy New Year 2018
గౌ॥ ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, క్వారీ సిబ్బందికి మిత్రులకు, శ్రేయోభిలాషులకు, నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
M /s GOLDEN ROCK EXPORT
D.No. 1-128, Vamsadhara Colony, Tekkali, 532201
Srikakulam Dist, AP

2018 మమ్ములను ఎంతగానో ఆదరిస్తున్న కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
Manufacturers of 300, 500, 750, 1000, 1500, 2000, 3000, 5000Ltrs
PREWAT precious forever
Devi Top Up
WATER STORAGE TANKS
DEVI PREWAT Pvt. Ltd.,
9866076224, 9491804105, 9866009774
DEVI BOREWELLS HIG-20, Samathanagar, Pedagantyada
DEVI ENTERPRISES NH-5, Old Gajuwaka, Visakhapatnam

స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ ఆంధ్ర
స్వచ్ఛ సిక్కోలు
మరుగుదొడ్డి నిర్మాణానికి ప్రభుత్వ సహాయం
రూ॥ 12,000/- నుండి
రూ॥ 15,000/- వరకు
టోల్ ఫ్రీ నెం. 1800-425-4488
నా సిక్కోలు బిడ్డలు తల వంచుకుని చెంబుతో వెళ్లటమా...! నేనొప్పుకోను
శ్రీమతి కరణం మల్లేశ్వరి
ఆడపిల్లల ఆత్మ గౌరవం కాపాడాలి, మరుగుదొడ్లు నిర్మించాలి-ఉపయోగించాలి | జిల్లా కలెక్టర్, శ్రీకాకుళం జిల్లా

'సాక్షి' ఏజెంట్‌గా చేరండి... ఆర్థికంగా ఎదగండి...
భాగస్వామ్యమునకు ఇదే మా ఆహ్వానం
పత్రికలో... వార్తల సేకరణ మరియు ప్రచురణ ఒక ఎత్తయితే.. ఆ పత్రికను జనం చెంతకు చేర్చడము మరో యజ్ఞం...
నియమ నిబంధనలు:
1) డిపాజిట్ రుసుము చెల్లించగల స్తోమత కలిగి ఉండాలి.
2) స్థానికులు అయి ఉండాలి. 3) ప్రతి నెలా బిల్ సక్రమంగా చెల్లించగలగాలి.
4) పేపర్ ఆలస్యము లేకుండా చందా దారులకు అందజేయగలగాలి.
ఫోన్: 1800 270 1083
ఈ ప్రకటన ! ఏజెన్సీ ప్రాతినిధ్యం లేని ప్రాంతాలకు మాత్రమే...

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

సాక్షి క్లాసిఫైడ్స్

Education

EDUCATION

■D.Ed. సీట్లు (2017-2019 బ్యాచ్) కొరకు వెంటనే సంప్రదించండి. సీట్లు పరిమితం 9703779230, 9290163952
[S-881208]

Services

GOLD FINANCE



■బ్యాంకుల/ప్రైవేట్ సంస్థల నుండి అన్ని రకాల లోన్స్ మరియు గోల్డ్ లోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. సం॥ 7060175010, 7060156940
[C-885023]

■Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421
[O-617701]

TOURS & TRAVELS



■13 రో॥ కాశీ, నేపాల్, ముక్తినాథ్ యాత్ర, లుంబిని, జనక్‌పూర్, పోక్రా, పశుపతినాద్ : రైల్లో యాత్ర తేది 11-03-18, మనిషి ఒక్కరికి రూ.19,000/- Cont : Sreeman Travels, VSP. ✆ 99493 86768, 79898 15744.
[V- 688807]

■19 రో॥ చార్‌ధామ్ యాత్ర, కేదార్, బద్రి, గంగోత్రి యమునోత్రి, హరిద్వార్, బ్రహ్మకపాలం, ఋషికేష్, ఆగ్రా, మధుర, బృందావన్, ఢిల్లీ, కురుక్షేత్ర, బ్రహ్మ సరోవర్ : రైల్లో యాత్ర తేది 02-05-2018. మనిషి ఒక్కరికి రూ.22,999/- Con : Sreeman Travels, VSP. ✆ 99493 86768, 79898 15744.
[V- 688808]

XEROX

■న్యూయర్ స్పెషల్ ఆఫర్ : A3 మరియు A4 జెరాక్స్ మిషన్లు మరియు ప్రింటర్లపై ప్రత్యేక డిస్కౌంట్ ఆఫర్ 31, 1, 2 తేదీలలో మాత్రమే. శ్రీలక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్. ఫోన్ : 98666 81666.
[V- 5439]

Wanted

■మీ జిల్లాల్లోని ప్ర॥ ప్రై॥ LTD కం॥లకు సూ॥వైజర్స్, ప్యాకర్స్, ITI ఆల్‌ట్రేడ్స్ ఇన్‌చార్జెస్, ఆపరేటర్స్ కావలెను. జీతం : 13,500/- ఆపైన + O.T కలదు. బో॥ 2 వేలు. రూం+భో॥ ఫ్రీ. Ph : 96760 28517.
[V- 301]

■ప్రముఖ SPBM Govt (R) సంస్థ నందు పర్మినెంట్‌గా పనిచేయుటకు 7th, 10th, ITI, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్నవారు కావలెను. Age : 18 to 25 సం॥లోపు. Sal: 5,000 to 15,000. నో ఫ్రీజు. రూం ఫ్రీ. సంప్ర॥ 99597 29556
[R-980623]



గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తాం

- ఏపీ సీపీఎస్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యుగంధర్ డిమాండ్


ఎంపికైన సీపీఎస్ జిల్లా నూతన కార్యవర్గం

శ్రీకాకుళం అర్బన్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలని ఏపీ సీపీఎస్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్వీ యుగంధర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎన్‌జీఓ కార్యాలయంలో ఏపీ సీపీఎస్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేయకపోతే దశల వారీగా ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ విధానం రద్దు వల్ల ప్రభుత్వంపై ఎటువంటి ఆర్థిక భారం పడదని స్పష్టం చేశారు. సీపీఎస్ రద్దు కోసం పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో జనవరి 9న పాత తాలూకాల వద్ద జరగనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఏపీ సీపీఎస్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక ఆ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యుగంధర్ సమక్షంలో జరిగింది. ఇందులో సంఘం గౌరవ అధ్యక్షుడిగా యూ.కేశవరావు, అధ్యక్షుడుగా జి.భాస్కరరావు, ప్రధాన కార్యదర్శిగా చల్లా దుర్గాప్రసాదరావు, అసోసియేట్ అధ్యక్షుడిగా రత్నకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పి.మురళీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా కె.మోహన్, ఉపాధ్యక్షులుగా కె.ఎర్రంనాయుడు, పి.తేజేశ్వరరావు, బి.గోవిందరావు, ఎ.తిరుమలరావు, బి.ఈశ్వరరావు, ఎ.లక్ష్మణరావు, సురేష్‌పాత్రో, కార్యదర్శులుగా ఎం.అమరనాథ్, వై.శంకరరావు, ఎన్.సుహాష్, ఎస్.దాలిబందు, ఎన్.భరణికుమార్, ఎం.నీలంకుమార్, జి.సింహాచలం, కె.ప్రకాష్, పి.గౌరీశంకర్, ఎన్.కృష్ణారావులు ఎంపికయ్యారు.

మహిళా కార్యవర్గం

మహిళా అధ్యక్షురాలిగా ఎ.అరుణకుమారి, ఉపాధ్యక్షులుగా డి.లక్ష్మీపార్వతి, పి.యశోద, కె.షర్మిళ, ఎన్.సుజాత తదితరులు ఎంపికయ్యారు.

‘తెలుకుల సంఘం ప్రగతే లక్ష్యం’


సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: తెలుకుల సామాజక వర్గ ప్రగతే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని ఆ సంఘం నాయకులు ఇంజరాపు జయదేవ్ పిలుపునిచ్చారు. ఎచ్చెర్ల సమీపంలోని తోటల్లో అఖిల గాండ్ల తెలుకుల సంక్షేమ సంఘం జిల్లా వన మహోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజక వర్గ ప్రగతి, భవిష్యత్‌లో అనుసరించాల్సిన వ్యూహం, విద్యా, సామాజక, ఆర్థికంగా వెనుకబాటులో ఉన్నవారికి చేయూత అందించడం వంటి అంశాలపై చర్చించారు. ప్రస్తుతం జిల్లాలో రాజకీయంగా, సామాజకంగా, విద్యాపరంగా తెలుకులు వెనకబడి ఉన్నారని... బీసీ–బీలో ఉన్నా, రిజర్వేషన్ పరంగా వెనుకబాటు ప్రధాన సమస్యగా ఉందని ఇంజరాపు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుకులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేయడంతో పాటు విద్యాపరంగా ప్రత్యేక ప్రాధాన్యత నివ్వాలని, సమాజక వెనుకబాటు ఆధారంగా రిజర్వేషన్లలో మార్పులకు శ్రీకారం చుట్టాలని కోరారు. ప్రస్తుతం సామాజక వర్గంలో వెనుకబడి ఉన్న వారి ప్రగతి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు వివరించారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం ప్రతినిధులు కేవీఎస్ ప్రసాధరావు, భాష్కరరావు, శరత్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యాలయం తల్లితో సమానం

- ఘనంగా వెన్నెలవలస నవోదయ పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

సరుబుజ్జిలి: జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు సాధించి.. తనకంటూ గుర్తింపు తెచ్చిపెట్టిన విద్యాలయం ప్రతి ఒక్క విద్యార్థికి జన్మనిచ్చిన తల్లి వంటిదని వెన్నెలవలస నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు పేర్కొన్నారు. 2017–18 విద్యా సంవత్సరానికి సంబంధించి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆ విద్యాలయంలో ఆదివారం జరిగింది. ముందుగా విద్యాలయం ఆవరణలోని సరస్వతీ విగ్రహానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసిన అతిథులు కార్యాక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా సాధించిన ప్రగతి, భవిష్యత్ కార్యాచరణ, అభివృద్ధి కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రిన్సిపాల్ వివరించారు. విద్యాలయంలో చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉన్నత స్థాయిలో ఉన్న పూర్వ విద్యార్థులు తమ మాతృసంస్థ అభివృద్ధికి సామూహికంగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు అనుభవాలు, వృత్తి, ప్రవృత్తులు, కుటుంబ వ్యవహారాలు, విద్యాలయంలో పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. దీనితో పాటు విద్యాలయం అభివృద్ధి కోసం చర్చించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రంగారావు, విద్యాలయం ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న అతిథులు

రైల్వేజోన్‌పై నమ్మకం ఉంది

- ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు


మాట్లాడుతున్న ఎంపీ రామ్మోహన్‌నాయుడు

శ్రీకాకుళం రూరల్: విశాఖపట్నం కేంద్రంగా రైల్వేజోన్ వస్తోందనే నమ్మకం ఉందని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు స్పష్టంచేశారు. పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైల్వేజోన్ కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు తెలిపారు. దీనికి అందరూ సహాయ సహకారాలు కావాలని కోరారు. గత నాలుగు సంవత్సరాలలో రూ.23 కోట్ల ఎంపీ నిధులను జిల్లా వ్యాప్తంగా సీసీ రోడ్లుకు, బస్ సెల్టర్లు, శ్మశాన వాటికల అభివృద్ధికి ఖర్చు చేశామని పేర్కొన్నారు. ఈ ఏడాది తనకు అన్ని విధాలుగా కనిసొచ్చిందని.. ఐక్యరాజ్య సమితిలో పాల్గొనడం మరిచిపోలేని అనుభూతని ఆనందం వ్యక్తం చేశారు. సమావేశంలో టీడీపీ నేతలు ముద్దాడ కృష్ణమూర్తి నాయుడు, మాదారపు వెంకటేష్, అరవల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో ఆరు ఇసుక లారీలు

శ్రీకాకుళం రూరల్: మండలంలోని బట్టేరు, పొన్నాం పరిసర ప్రాంతాల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీలపై స్థానిక తహసీల్దార్ మురళీకృష్ణ, రెవెన్యూ సిబ్బంది ఆదివారం దాడులు నిర్వహించారు. ముందస్తు సమాచారం మేరకు రెవెన్యూ సిబ్బంది అంతా లారీలు పట్టుకునేందుకు నలువైపులా జల్లెడ పట్టారు. బట్టేరు గుండా ఇసుక లోడ్లుతో విశాఖపట్నం వెళ్తున్న 6లారీలను పట్టుకున్నారు. ఇంతలో మరో లారీ తప్పించుకుందని తహసీల్దార్ తెలిపారు. ఆ ఆరు లారీలపై కేసులు నమోదు చేస్తూ రూరల్ పోలీస్టేషన్‌కు తరలించారు. ఈ దాడుల్లో ఆర్ఐలు లింగరాజు, మౌళి, తదితరులు పాల్గొన్నారు.

గోరంతలను కొండంతలుగా చెప్పడమే 'అతిశయోక్తి'



గంగనపల్లె వెంకటరమణ
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),
జెడ్పీహెచ్ఎస్, పి.వి.జి. పల్లె,
పుల్లంపేట, వైఎస్ఆర్ కడప జిల్లా



అమరావతి

సామర్థ్యం: 3. భాషాంశాలు (పదజాలం)

◆ **కింది పదాలకు అర్థాలు రాసి, వాటిని సొంత వాక్యాల్లో ప్రయోగించండి.**

1. దగ్గర = చేరువలో, సమీపంలో
రాజంపేట పట్టణానికి దగ్గరలో అన్నమాచార్యుల జన్మస్థలం తాళ్లపాక గ్రామం ఉంది.
2. జగజ్జేగీయమానం = ప్రపంచంచే కీర్తింపబడటం
చరిత్రలో అలెగ్జాండర్ జగజ్జేగీయమానంగా వెలుగొందాడు.
3. వైభవోపేతం = వైభవంతో కూడి ఉండటం
జనక మహారాజు తన కుమార్తె సీత వివాహాన్ని వైభవోపేతంగా జరిపించాడు.
4. పునీతం = పవిత్రం
తథాగతుని పాదస్పర్శతో అమరారామం పునీతమైందని బౌద్ధుల విశ్వాసం.
5. ముగ్ధులు = ఆనంద పరవశులు
హరిక అద్భుత నృత్య ప్రదర్శనను చూసిన ప్రేక్షకులు ముగ్ధులయ్యారు.

◆ **కింది పదాలకు పర్యాయ పదాలు రాసి, వాటితో సొంత వాక్యాలు రాయండి.**

1. కీర్తి = యశస్సు, ఖ్యాతి
మన ఆంధ్రప్రదేశ్ కీర్తి పతాకం వినువీధుల్లో రెపరెపలాడాలి.
ఎంతోమంది ఖ్యాతి గడించినవారు ఆంధ్రప్రదేశ్ యశస్సును పెంచారు.
2. కానుక = చందా, కానిక
నేను వినాయక చవితి ఉత్సవాలకు చందా ఇచ్చాను. అలా కానిక ఇవ్వడం నాకెంతో సంతోషాన్నిచ్చింది.
3. గ్రంథం = పుస్తకం, పొత్తం
పుస్తకాలను పువ్వుల్లాగ చూసుకోవాలి. పొత్తములను మురికి చేయరాదు.
4. రాజు = ప్రభువు, నరపతి
విజయనగర ప్రభువు శ్రీకృష్ణదేవరాయలు. ఆ నరపతి కొలువులో అష్టదిగ్గజ కవులు ఉండేవారు.
5. పురం = నగరం, పట్టణం
మేము కడప నగరంలో నివసిస్తున్నాం. మా పట్టణమంటే మాకెంతో ఇష్టం.
6. సందేహం = అనుమానం, సందిగ్ధం
విద్యార్థులకు చదివేటప్పుడు అనుమానాలు వస్తాయి. ఆ సందిగ్ధాలను ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలి.

వ్యాకరణాంశాలు

◆ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.**

1. భయపడు = భయము + పడు – పడ్వాదుల సంధి
2. సందేహపడు = సందేహము + పడు – పడ్వాదుల సంధి
3. ఆనందపడు = ఆనందము + పడు – పడ్వాదుల సంధి
4. సన్నుతి = సత్ + నుతి – అనునాసిక సంధి
5. భంగపడు = భంగము + పడు – పడ్వాదుల సంధి

◆ **కింది ప్రత్యక్ష వాక్యాలను పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.**

1. 'నేను నేటి సినిమాలను చూడలేకపోతున్నాను' అని అమ్మతో అన్నాను.
జ. తాను నేటి సినిమాలను చూడలేకపోతున్నానని అమ్మతో అన్నాడు.
2. 'నీకివ్వాల్సింది ఏమీలేదు' అని నాతో అతడన్నాడు.
జ. నాకివ్వాల్సింది ఏమీ లేదని నాతో అతడన్నాడు.

◆ **కింది వాక్యాలను ప్రత్యక్ష కథనంలోకి మార్చి రాయండి.**

1. సుందరకాండ చదవాలని తనకు ఉపాధ్యాయుడు చెప్పాడు.
జ. 'సుందరకాండ చదువు' అని నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు.
2. వాళ్ళమ్మ చెప్పింది భానుప్రకాశ్ ఊరికెళ్లాడని.
జ. 'భానుప్రకాశ్ ఊరికెళ్లాడు' అని వాళ్లమ్మ చెప్పింది.
3. ప్రజ్ఞ పద్యాలు బాగా పాడిందని అందరూ అనుకుంటున్నారు.
జ. 'ప్రజ్ఞ పద్యాలు బాగా పాడింది' అని అందరను కుంటున్నారు.

◆ **కింది వాక్యాలలోని అలంకారాలను గుర్తించండి. లక్షణాలను రాయండి.**

1. వాడు తాటిచెట్టంత పొడవు ఉన్నాడు.
2. దేవాలయ గోపురాలు ఆకాశానికంటుతున్నాయి.
3. రంగయ్య పొలంలో బంగారం పండింది.

జ: పై మూడు వాక్యాల్లో అతిశయోక్తి అలంకారం ఉంది.
లక్షణం: విషయాన్ని ఉన్నదాని కంటే ఎక్కువచేసి చెప్పడాన్ని అతిశయోక్తి అంటారు. లేదా గోరంతలను కొండంతలుగా చేసి చెప్పడాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.

◆ **కింది పద్యంలోని అలంకారాన్ని గుర్తించండి. లక్షణ సమన్వయం చేయండి.**

కందం: చుక్కలు తలపూవులుగా
అక్కజముగ మేను పెంచి యంబర వీధిన్
వెక్కసమై చూపట్టిన
అక్కోమలి ముదము నొందె ఆత్మస్థితిలోన్

జ. పద్యంలో అతిశయోక్తి అలంకారం ఉంది.
లక్షణం: గోరంతలను కొండంతలుగా చేసి చెప్పడాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.
సమన్వయం: హనుమంతుడు తన శరీరాన్ని పెంచాడు. అప్పుడు ఆకాశంలోని నక్షత్రాలు హనుమంతుని తలలో పూవులుగా కనబడ్డాయని చెప్పడం జరిగింది. ఎంత ఎత్తుకెదిగినా ఆకాశంలోని నక్షత్రాలు తల పూవులుగా ఉండడం అనేది జరగదు. కాబట్టి ఇది అతిశయోక్తి అలంకారం అవుతుంది.

మాతృభావన

ప్రకృతి పదాలు – వికృతి పదాలు

1. రాజ్ఞి – రాణి	2. ఆజ్ఞ – ఆన
3. ఛాయ – చాయ	4. రత్నము – రతనము
5. భక్తి – బత్తి	6. గౌరవము – గారవము
7. బ్రహ్మ – బమ్మ / బొమ్మ	8. పుణ్యము – పున్నెము
9. జ్యోతి – జోతి	10. రాశి – రాసి
11. గృహము – గీము	12. దోషము – దోసము
13. అంబ– అమ్మ	14. భాగ్యము – బాగ్గెము

వ్యుత్పత్త్యర్థాలు

వ్యుత్పత్తి పదం	వ్యుత్పత్తి	అర్థం
1. శివుడు	సాధువుల హృదయంలో శయనించి ఉండేవాడు, మంగళప్రదుడు	ఈశ్వరుడు
2. పతివ్రత	పతిని సేవించడమే వ్రతంగా కలిగినది	సాధ్వి
3. పురంధ్రి	గృహమును ధరించునది	ఇల్లాలు
4. అంగన	శ్రేష్ఠమైన అవయవాలు కలది	స్త్రీ

నానార్థాలు

1. వాసము = ఇల్లు, వస్త్రం
2. సూత్రము = దారం, వ్యాకరణ సూత్రం, నియమం
3. చరణము = పాదం, పద్యపాదం, వేదభాగం, కిరణం
4. హరి = కోతి, ఇంద్రుడు, విష్ణువు
5. రత్నము = మణి, శ్రేష్ఠము, సూదంటు రాయి

◆ **కింది పద్య పాదాల్లోని అలంకారాన్ని గుర్తించండి. దాని లక్షణం రాయండి.**

'అనుచున్ జీవులు మీఱు కన్నుఁగవతో, నాస్పందతోష్ఠంబుతో ఘన హుంకారముతో నటద్భ్రుకుటితో గర్జిల్లు నా భోసలేశున్ జూడన్ ...'
అలంకారం: స్వభావోక్తి
లక్షణం: జాతి, గుణ, క్రియాదులను ఉన్నవి ఉన్నట్లుగా వర్ణిస్తే దాన్ని స్వభావోక్తి అలంకారం అంటారు.

◆ **కింది పద్య పదాలకు గురు, లఘువులను గుర్తించి, గణ విభజన చేసి, అవి ఏ పద్యాలకు సంబంధించినవో రాయండి.**

1. మ | స | జ | స | త | త | గ
UUU | IIU | IUI | IIU | UUI | UUI | U
ఆయమీ యొకరా జీవాన ముసుబు న్యావాస ముచెద్చి నా
పద్యం: శార్దూలం
గణాలు: మ, స, జ, స, త, త, గ
యతి మైత్రి: 1-13 అక్షరాలు

2. స | భ | ర | న | మ | య | వ
IIU | UII | UIU | III | UUU | IUU | IU
అనల జ్యోతుల నీవతి ప్రతలం బాపాచా రులైడా యుభూ
పద్యం: మత్తేభం
గణాలు: స, భ, ర, న, మ, య, వ
యతి మైత్రి: 1-14 అక్షరాలు

◆ **కింది పదాలను విడదీసి, సంధి పేర్లు రాయండి.**

1. పుణ్యావాసము = పుణ్య + ఆవాసము – సవర్ణదీర్ఘ సంధి
2. మదోన్మాదము = మద + ఉన్మాదము – గుణ సంధి
3. స్నిగ్ధాంబుద = స్నిగ్ధ + అంబుద – సవర్ణదీర్ఘ సంధి
4. సరభసోత్సాహం = సరభస + ఉత్సాహం – గుణసంధి
5. గుణౌద్ధత్యం = గుణ + ఔద్ధత్యం – వృద్ధి సంధి
6. రసైక స్థితి = రస + ఏకస్థితి – వృద్ధి సంధి
7. బంధమూడ్చి = బంధము + ఊడ్చి – ఉత్వ సంధి
8. అవ్వారల = ఆ + వారల – త్రిక సంధి
9. భక్తులు = భక్త + ఆలు – రుగాగమ సంధి
10. బాలెంతరాలు = బాలెంత + ఆలు – రుగాగమ సంధి
11. గుణవంతురాలు = గుణవంత + ఆలు – రుగాగమ సంధి
12. దేశాల = దేశము + ల – ఉలుగల సంధి
13. పుస్తకాలు = పుస్తకము + లు – ఉలుగల సంధి
14. సమయాన = సమయము + న – ఉలుగల సంధి
15. వాఙ్మయం = వాక్ + మయం – అనునాసిక సంధి
16. రాణ్మహేంద్రవరం = రాట్ + మహేంద్రవరం – అనునాసిక సంధి
17. జగన్నాథుడు = జగత్ + నాథుడు – అనునాసిక సంధి
18. తన్మయము = తత్+ మయము – అనునాసిక సంధి
19. రాణ్మణి = రాట్ + మణి – అనునాసిక సంధి
20. మరున్నందనుడు = మరుత్ + నందనుడు – అనునాసిక సంధి

జానపదుని జాబు

◆ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.**

1. ఆహాహా = ఆహా + ఆహా – ఆమ్రేడిత సంధి
2. ఏమేమి = ఏమి + ఏమి – ఆమ్రేడిత సంధి
3. అక్కడక్కడ = అక్కడ + అక్కడ – ఆమ్రేడిత సంధి
4. పట్టపగలు = పగలు + పగలు – ఆమ్రేడిత సంధి
5. పూరెమ్మ = పూవు + రెమ్మ – ప్రాతాది సంధి
6. పూఁదోట = పూవు + తోట – ప్రాతాది సంధి
పూ + తోట – సరళాదేశ సంధి
7. మీఁగడ = మీదు + కడ – ప్రాతాది సంధి
మీ + కడ – సరళాదేశ సంధి
8. కెందామరలు = కెంపు + తామరలు – ప్రాతాది సంధి
కెం + తామరలు – సరళాదేశ సంధి
9. ప్రాయిల్లు = ప్రాత + ఇల్లు – ప్రాతాది సంధి
ప్రా + ఇల్లు – యడాగమ సంధి

◆ **కింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యాలుగా మార్చి రాయండి.**

1. మహేశ్ పాఠం చదివాడు. మహేశ్ పాఠం అర్థం చేసుకున్నాడు.
జ. మహేశ్ పాఠం చదివి, అర్థం చేసుకున్నాడు.
2. వైద్యుడు ప్రథమ చికిత్స చేస్తాడు. వైద్యుడు మందులు ఇస్తాడు.
జ. వైద్యుడు ప్రథమ చికిత్స చేశాక మందులు ఇస్తాడు.
3. మనస్విని టీవీ చూస్తుంది. మనస్విని నృత్యం చేస్తుంది.
జ. మనస్విని టీవీ చూస్తూ నృత్యం చేస్తుంది.

◆. **కింది సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యాలుగా మార్చి రాయండి.**

1. రామకృష్ణారెడ్డి గురువు. వేంకటరమణ శిష్యుడు.
జ. రామ కృష్ణారెడ్డి వేంకటరమణలు గురుశిష్యులు.
2. చందన సంగీతం నేర్చుకుంటుంది. చందన నృత్యం నేర్చుకుంటుంది.
జ. చందన సంగీతం, నృత్యం నేర్చుకుంటుంది.
3. హరికకు పాడటమంటే ఆసక్తి. హరికకు వినడమంటే విరక్తి.
జ. హరికకు పాడటమంటే ఆసక్తి, కానీ వినడమంటే విరక్తి.
4. రాజు బడికి వచ్చాడు. నాయుడు బడికి వచ్చాడు. ప్రసాద్ బడికి వచ్చాడు.
జ. రాజు, నాయుడు, ప్రసాద్‌లు బడికి వచ్చారు.
5. ఆయన కవి. ఆయన గాయకుడు. ఆయన విద్యావేత్త.
జ. ఆయన కవి, గాయకుడు, విద్యావేత్త.

MEDICAL అంటే శ్రీగాయత్రి!

NEET All India 5th Rank
AIIMS All India 10th Rank
JIPMER All India 2nd Rank
SRIGAYATRI ACADEMY
www.srigayatri.com Cell: 9581991018/1019
మెడికల్ ర్యాంకర్ ఆరుషిని అభినందిస్తున్న శ్రీగాయత్రి విద్యాసంస్థల అధినేత శ్రీ పి.లక్ష్మీకాంత మూర్తిగారు.
షార్ట్‌టర్మ్ క్లాసులు ప్రారంభం: 19-3-2018
(Dwaraka) https://t.me/telugudailynews

సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?



బొమ్మనబోయిన శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ

ప్రకృతి వైపరీత్యాలు

మాదిరి ప్రశ్నలు

1. భారతదేశంలో తరచుగా తుఫానులకు గురయ్యే ప్రాంతాలు ఏవి?
   ఎ) తూర్పు, ఈశాన్య ప్రాంతాలు
   బి) తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలు
   సి) పశ్చిమ, నైరుతి ప్రాంతాలు
   డి) పశ్చిమ, వాయవ్య ప్రాంతాలు
2. వరదలు ఎక్కువగా సంభవించే మైదాన ప్రాంతాలు ఏవి?
   ఎ) గంగా సింధూ మైదానం
   బి) దక్కన్ పీఠభూమి మైదాన ప్రాంతం
   సి) కృష్ణా- గోదావరి డెల్టా మైదానం
   డి) గంగా-బ్రహ్మపుత్ర మైదానం
3. దక్షిణ భారతదేశంలో తీవ్ర కరువుకు గురయ్యే ప్రాంతం ఏది?
   ఎ) రాయలసీమ (ఆంధ్రప్రదేశ్)
   బి) కొంగునాడు (తమిళనాడు)
   సి) దక్షిణ తెలంగాణ
   డి) వయనాడు (కేరళ)
4. కింది వాటిలో వేగంగా వచ్చే విపత్తులు కానివి ఏవి?
   ఎ) అగ్నిపర్వతాలు పగిలిపోవడం
   బి) కొండ చరియలు విరిగిపడటం
   సి) వరదలు రావడం
   డి) కరువుకాటకాలు సంభవించడం
5. కింది వాటిలో విపత్తుల నిర్వహణ చర్యలకు కు సంబంధించనిది ఏది?
   ఎ) విపత్తులు రాకుండా ఆపడం
   బి) విపత్తుల ప్రభావాన్ని తగ్గించడం
   సి) విపత్తులను ఎదుర్కొనే సంసిద్ధతను ఏర్పరచడం
   డి) పైవేవీ కావు
6. 'సునామీ' అనే పదంలో 'సు' అంటే జపాన్ భాషలో అర్థమేమిటి?
   ఎ) అల బి) ప్రమాదం
   సి) సముద్రం డి) రేవు
7. సునామీకి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
   ఎ) సునామీ అలలు తీరాన్ని చేరుతున్నప్పుడు వాటి వేగం, తరంగ దైర్ఘ్యం తగ్గుతుంది
   బి) సముద్రంలో భూపలకల కదలికల వల్ల, అగ్నిపర్వతాల విస్ఫోటనం వల్ల, కొండచరియలు విరిగిపడటం వల్ల సునామీ వస్తుంది
   సి) రోజులో ఏ సమయంలోనైనా సునామీ సంభవించవచ్చు
   డి) పైవన్నీ సరైనవే
8. తక్కువ వర్షపాతం కురవడం అంటే?
   ఎ) సగటు వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడటం
   బి) సగటు వర్షపాతం కంటే 20-59 శాతం తక్కువగా వర్షం పడటం
   సి) సగటు వర్షపాతం కంటే 19 శాతం ఎక్కువ నుంచి 19 శాతం తక్కువ వరకు వర్షపాతం ఉండడం
   డి) సగటు వర్షపాతంలో 60 శాతం కంటే తక్కువగా వర్షం పడటం
9. కరువు ప్రభావం వల్ల ఏర్పడే తీవ్ర పరిణామాల్లో కింది వాటిలో లేనిది ఏది?
   ఎ) భూగర్భ నీటిమట్టం పడిపోతుంది
   బి) ప్రజల వలసలు పెరుగుతాయి
   సి) వ్యవసాయ అనుబంధ రంగాల్లోని ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది
   డి) పైవేవీ కావు
10. IWMPను విస్తరించండి.
   ఎ) Integrated Watershed Management Programme
   బి) Internal Water Management Programme
   సి) Integrated Water Maintenance Project
   డి) Internal Watershed Management Project
11. 'టెర్రరిజం' (ఉగ్రవాదం) అనే ఆంగ్ల పదం 'Terrorisme' అనే ఏ భాషాపదం నుంచి ఉద్భవించింది?
   ఎ) గ్రీక్ బి) ఫ్రెంచ్
   సి) లాటిన్ డి) ఇటాలియన్
12. భూకంపం సంభవించే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
   ఎ) భూకంప నాభి
   బి) భూకంప అధికేంద్రం
   సి) భూకంప ద్రోణి
   డి) భూకంప పరివాహం
13. భూకంపాలను నమోదు చేసే కేంద్రాలకు మొదటగా చేరే తరంగాలు ఏవి?
   ఎ) P తరంగాలు బి) S తరంగాలు
   సి) M తరంగాలు డి) L తరంగాలు
14. కింది వాటిలో 'ర్యాలీ తరంగాలు' ఏవి?
   ఎ) P తరంగాలు బి) S తరంగాలు
   సి) T తరంగాలు డి) L తరంగాలు
15. భూ ఉపరితలంపై నష్టానికి కారణమవుతున్న భూకంప తరంగాలు ఏవి?
   ఎ) ప్రాథమిక తరంగాలు
   బి) గౌణ తరంగాలు సి) దీర్ఘ తరంగాలు
   డి) చర్యశీలా తరంగాలు

SAARC

డీఎస్సీ
సోషల్ స్టడీస్
ప్రత్యేకం

16. లోతునాభి (Deep Focus) భూకంపాలు అంటే?
   ఎ) భూకంప నాభి లోతు 300కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
   బి) భూకంప నాభి లోతు 500కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
   సి) భూకంప నాభి లోతు 300కి.మీ.-500కి.మీ. మధ్య ఉండి ఏర్పడే భూకంపాలు
   డి) భూకంప అభికేంద్రానికి అతి లోతుగా ఏర్పడే భూకంపాలు
17. కింది వాటిలో భూకంపాలు సంభవించడానికి కారణం కానిది ఏది?
   ఎ) హిమ సంపాతాలు
   బి) భూపాతాలు
   సి) అత్యధిక స్థాయిలో అంతర్భూజల నిక్షేపాలను వినియోగించడం
   డి) పైవేవీ కావు
18. అత్యధికంగా భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో కింది వాటిలో లేనిది ఏది?
   ఎ) అలూషియన్ ద్వీపాలు
   బి) కాకసమ్ పర్వతాలు
   సి) కురైల్ ద్వీపాలు డి) అకైషీ పర్వతాలు
19. కింది వాటిలో అత్యంత తీవ్ర భూకంపం ఏది?
   ఎ) కోయనా భూకంపం (మహారాష్ట్ర- 1967)
   బి) ఉత్తర కాశీ భూకంపం (ఉత్తరప్రదేశ్- 1991)
   సి) లాతూరు భూకంపం (మహారాష్ట్ర- 1993)
   డి) భుజ్ భూకంపం(గుజరాత్- 2001)
20. 'ఫూజిటా స్కేలు' ఏ ప్రకృతి విధ్వంసాన్ని వర్గీకరిస్తుంది?
   ఎ) భూకంపాలు బి) టొర్నెడొలు
   సి) సునామీలు డి) భూపాతాలు
21. జాతీయ విపత్తుల నిర్వహణ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
   ఎ) డిసెంబర్ 28 బి) అక్టోబర్ 29
   సి) మే 10 డి) జూన్ 27
22. సాధారణంగా సునామీ సగటు వేగం ఎంత ఉంటుంది?
   ఎ) 800 కి.మీ./గం.
   బి) 500 కి.మీ./గం.
   సి) 1000 కి.మీ./గం.
   డి) 200 కి.మీ./గం.
23. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
   ఎ) ఇవా (హవాయి)
   బి) హోనోలులు (హవాయి)
   సి) పాల్మర్ (అలస్కా) డి) గోవా
24. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికారిక సంస్థను ఏ సంవత్సరంలో నెలకొల్పారు?
   ఎ) 2005 బి) 2006
   సి) 2008 డి) 2009
25. జాతీయ విపత్తు స్పందన దళం (National Disaster Response Force) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
   ఎ) హైదరాబాద్ బి) చెన్నై
   సి) న్యూఢిల్లీ డి) ముంబై
26. కింది వాటిలో విపత్తు నిర్వహణ చర్యల్లో భాగం కాని కార్యక్రమం ఏది?
   ఎ) సహాయక చర్యలు చేపట్టడం
   బి) నియంత్రణ
   సి) పునరావాసం కల్పించడం
   డి) ఉపశమన చర్యలు
27. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?
   ఎ) కేంద్ర హోం మంత్రి
   బి) కేంద్ర రక్షణ మంత్రి
   సి) కేంద్ర పర్యావరణ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి
   డి) ప్రధానమంత్రి
28. 'డిజాస్టర్' (విపత్తు) అనే ఆంగ్ల పదం 'Dusaster' అనే గ్రీకు పదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
   ఎ) ప్రమాదకరమైన పక్షి
   బి) దుష్ట రాక్షసి సి) చెడు నక్షత్రం
   డి) శాంతి దేవత
29. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.0గా నమోదైతే, అది ఎన్ని అణుబాంబుల శక్తితో సమానంగా అంచనా వేస్తారు?
   ఎ) 100 బి) 1000
   సి) 10 డి) 10,000
30. ఇప్పటివరకు అత్యధిక ప్రాణ నష్టం కలిగించిన తుఫాన్ ఏది?
   ఎ) కత్రినా బి) టిప్
   సి) భోలా డి) ఐలా
31. భూకంప సముద్ర తరంగం అంటే?
   ఎ) భూకంపం బి) సునామీ
   సి) టొర్నెడొ డి) భూపాతం
32. 'టొర్నెడొ' అనే ఆంగ్ల పదం 'Tronada' అనే స్పానిష్ భాషాపదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
   ఎ) గాలి తుఫాను బి) మెరుపుల వర్షం
   సి) భయంకరమైన ఉరుము
   డి) ఉరుముల తుఫాను
33. అతి తీవ్రమైన టొర్నెడొల వాయువేగం గంటకు ఎన్ని కిలోమీటర్లు?
   ఎ) 100 పైన బి) 200 పైన
   సి) 300 పైన డి) 500 పైన
34. కాన్సాస్ (USA) నగరంలోని ఒక పిండి బస్తా ఏ ప్రకృతి విపత్తు వల్ల 177 కి.మీ. దూరంలోని ప్రదేశంలో లభించింది?
   ఎ) సునామీ బి) భూపాతం
   సి) వరదలు డి) టొర్నెడొ
35. ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన టొర్నెడొలు ఏ దేశంలో సంభవిస్తున్నాయి?
   ఎ) యు.ఎస్.ఎ. బి) కెనడా
   సి) బంగ్లాదేశ్ డి) న్యూజిలాండ్
36. భూపాతాలకు దారితీసే ప్రధాన కారణాల్లో కింది వాటిలో లేనిది ఏది?
   ఎ) భూసహజ ప్రకంపనలు
   బి) అటవీ నిర్మూలన
   సి) శిలా శైథిల్యం డి) గనుల తవ్వకం
37. 'అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు దశాబ్దం'గా యూఎన్‌వో ఏ కాలాన్ని ప్రకటించింది?
   ఎ) 2000-2010 బి) 1990-2000
   సి) 2005-2015 డి) 2010-2020
38. కింది వాటిలో 'కేంద్రీయ ఉద్భేదనం' ద్వారా ఏర్పడిన అగ్నిపర్వతం ఏది?
   ఎ) ఎట్నా బి) క్రాకటోవా
   సి) కిలిమంజారో డి) హేల్యాకోలా
39. కింది వాటిలో ప్రపంచ మధ్య పర్వత మేఖలలో ఉన్న అగ్నిపర్వతం ఏది?
   ఎ) వెసూవియస్ బి) ఫ్యూజియామా
   సి) బారెన్ డి) మానాలోవా
40. 'మధ్యధరా సముద్రపు దీపస్తంభం' అని ఏ అగ్నిపర్వతాన్ని పిలుస్తారు?
   ఎ) కిలిమంజారో బి) స్ట్రాంబోలి
   సి) నార్కొండం డి) ఫ్యూజియామా
41. సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?
   ఎ) ఢాకా బి) కొలంబో
   సి) ఖాట్మండ్ డి) న్యూఢిల్లీ
42. ప్రపంచ విపత్తు నివేదికను ఎవరు తయారు చేస్తారు?
   ఎ) యూఎన్‌వో
   బి) ఇంటిగ్రేటెడ్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్
   సి) ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సొసైటీ
   డి) ఇంటర్నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్
43. విపత్తు నిర్వహణలో అత్యంత ముఖ్యమైన అంశం ఏది?
   ఎ) ఉపశమన చర్యలు
   బి) విపత్తు హెచ్చరిక సి) పునరావాసం
   డి) నష్ట నివారణ చర్యలు

సమాధానాలు

1) బి	2) డి	3) ఎ	4) డి	5) ఎ
6) డి	7) డి	8) బి	9) డి	10) ఎ
11) బి	12) ఎ	13) ఎ	14) డి	15) సి
16) ఎ	17) డి	18) బి	19) డి	20) బి
21) బి	22) ఎ	23) బి	24) ఎ	25) సి
26) బి	27) డి	28) సి	29) ఎ	30) సి
31) బి	32) డి	33) డి	34) డి	35) సి
36) ఎ	37) బి	38) ఎ	39) ఎ	40) బి
41) డి	42) సి	43) బి		

గతంలో వచ్చిన ప్రశ్నలు

1. ఆఫ్రికాలోని 'గుడ్‌హోప్ అగ్రం' వద్ద భూకంపం సంభవించింది. దాని 'S' తరంగాలు కింది వాటిలో ఏ ప్రాంతానికి ముందుగా చేరుతాయి? (డీఎస్సీ-2012)
   ఎ) బ్రెజిల్ బి) ఈజిప్ట్
   సి) ఆస్ట్రేలియా డి) అంటార్కిటికా
2. 2004లో హిందూ మహాసముద్రంలో వచ్చిన చారిత్రాత్మక సునామీ మాగ్నిట్యూడ్ ఎంత? (డీఎస్సీ-2012)
   ఎ) 6.0 బి) 7.0
   సి) 8.0 డి) 9.0
3. ప్రపంచంలో అత్యంత చురుకుగా ఉన్న అగ్నిపర్వతం ఏది? (టెట్-2017)
   ఎ) మౌంట్ వెసూవియస్
   బి) స్ట్రాంబోలి
   సి) మౌంట్ కిలిమంజారో
   డి) ఫ్యూజియామా
4. మెక్సికో సింధుశాఖలో ఏర్పడే చక్రవాతాలను ఏమంటారు? (టెట్ - 2014)
   ఎ) టైఫూన్లు బి) హరికేన్లు
   సి) సైక్లోన్లు డి) విల్లీ-విల్లీ
5. ద్రవ పదార్థాల ద్వారా ప్రసరించలేని భూకంప తరంగాలు ఏవి? (డీఎస్సీ-2006)
   ఎ) S తరంగాలు బి) M తరంగాలు
   సి) L తరంగాలు డి) P తరంగాలు

సమాధానాలు

1) బి 2) డి 3) బి 4) బి 5) ఎ



(Dwaraka) https://t.me/telugudailynews

కష్టాలు చూసైనా..‘చలి’ంచరా?

▶మొదటిపేజీ తరువాయి

వరకైనా సొంతూర్లలో ఉండనీయాలన్న నిర్వాసితుల విన్నపాలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. ఆగమేఘాలపై ముంపు గ్రామాల్లో ఇళ్లన్నీ నేలమట్టం చేయించింది. నిర్వాసిత కాలనీల్లో ఇప్పటికిప్పుడు ఇల్లు నిర్మించుకోవాలంటే నిర్వాసితుల చేతిలో పైసలూ లేవు. చాలా తక్కువ మందికి ఆ స్థోమత ఉన్నా మంచి ముహూర్తాలు లేవు. దీంతో వారంతా తాత్కాలికంగా పూరిళ్లు, రేకుల షెడ్డులే నిర్మించుకున్నారు. కానీ సర్కారే కాదు చలి కూడా వారిని గజగజ వణికిస్తోంది. డిసెంబర్ నెలంతా కనిష్ట ఉష్ణోగ్రతలు 13 డిగ్రీల సెల్సియస్ వరకూ పడిపోయింది. ఇక జనవరి నెలలో చలిపులి మరింత దారుణంగా విజృంభించే అవకాశం ఉంది.

విషయం ఇలా..

వంశధార ప్రాజెక్టు స్టేజ్–2 ఫేజ్–2 కింద ఉన్నవి 19 నిర్వాసిత గ్రామాలు కాగా వాటిలో ప్రాజెక్టు ప్రభావిత గ్రామాలు 14. ఆదివారం హిరమండలంలో ప్రభావిత భాగాన్నీ కూల్చివేయడంతో ముంపు గ్రామాల నేలమట్టం ప్రక్రియ పూర్తయ్యింది. ఈ నిర్వాసిత గ్రామాల పరిధిలోని 6,672 కుటుంబాలు నిర్వాసిత కాలనీలకు తరలివెళ్లాయి. ఎల్ఎన్ పేట, కొత్తూరు మండలాల పరిధిలోనున్న ఈ కాలనీల్లో చాలావరకూ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వ హయాంలోనే నిర్వాసితులకు స్థలాలు కేటాయించారు. దాదాపు సగం కుటుంబాలు అప్పట్లోనే కాలనీలకు తరలివెళ్లాయి. కానీ పంచరత్నాలుగా పేరున్న పాడలి, దుగ్గపురం, గార్లపాడు, తులగాం, పెద్దసంకిలితో పాటు బర్రిపేట, కోరాడ, చిన్నసంకిలి, హిరమండలం, భీమవరం, సొలిపి, గదవపేట, చిన్న కొల్లివలస గ్రామాలకు చెందినవారిలో చాలామంది వెళ్లలేదు. వైఎస్ రాజశేఖరరెడ్డి అకాల మరణం తర్వాత వచ్చిన ప్రభుత్వాలేవీ పరిహారం, ప్యాకేజీ చెల్లింపుల ప్రక్రియను ఆలస్యం చేయడంతో తరలింపు ప్రక్రియ గుదిబండగా మారింది. ఇంటిస్థలానికి, ఇంటి నిర్మాణానికి కలిపి రూ.5 లక్షలు చెల్లిస్తామని టీడీపీ ప్రభుత్వం ప్రకటించింది. అందులోనూ



కొత్తూరు మండలంలో కర్లెమ్మ నిర్వాసితుల కాలనీ

కొంతమందికి గతంలో ఇంటిస్థలం కోసం ఇచ్చిన రూ.50 వేలను మినహాయించి మిగతా రూ.4.50 లక్షల మొత్తం ఇటీవలే అధికారులు చెల్లించారు. చెక్‌లు చేతికిచ్చిన తర్వాత రెండు వారాలైన తిరగకముందే ఇళ్లను ఖాళీ చేయాలని ప్రభుత్వం ఒత్తిళ్లు పెంచింది. పరిహారం సొమ్ము కాస్తా అప్పులకే సరిపోవడం, పంట చేతికి వచ్చినా పైసలు లేకపోవడం, మరోవైపు ఇంటి నిర్మాణానికి ముహూర్తాలు లేకపోవడంతో కొంత గడువు కావాలని నిర్వాసితులు పలుమార్లు విన్నవించుకున్నారు. వారి తరపున వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పాతపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రెడ్డి శాంతి పలుమార్లు జిల్లా కలెక్టరుకు విన్నవించారు. కానీ ప్రభుత్వం నిర్వాసితుల ఇళ్లను కూల్చివేయడానికే మొగ్గుచూపడంతో వారు నిర్వాసిత కాలనీలకు వెళ్లకతప్పలేదు. పక్కా ఇల్లు నిర్మాణ పనులు చేయలేని పరిస్థితుల్లో రేకులు, మట్టిగోడలతో పూరిళ్లు నిర్మించుకుంటున్నారు. రాత్రిపూట ఉష్ణోగ్రతలు బాగా పడిపోవడంతో చలికి తట్టుకోలేక వృద్ధులు, చిన్నపిల్లలే కాదు పెద్దలూ గజగజ వణికిపోతున్నారు.

సర్కారు స్పందనే...ప్చ్!

నిర్వాసిత కాలనీల్లో రూ. 9.50 కోట్లతో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. సిమెంట్ రోడ్లు, విద్యుత్, తాగునీరు సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదు. వాటితో పాటు చలి పెద్ద సమస్యగా మారింది. ఈ చలికి తాళలేక నిర్వాసిత కాలనీల్లో ముగ్గురు వృద్ధులు ఇటీవల చనిపోయారు. ఈ పరిస్థితిని ముందుగానే ఊహించిన జిల్లా అధికారులు... కనీసం ఇంటికి రెండు దుప్పట్ల చొప్పున పంపిణీ చేయాల్సి ఉంటుందని ప్రభుత్వానికి నివేదించారు. ఇది జరిగి దాదాపు నెల రోజులు గడిచిపోతున్నా స్పందన కనిపించలేదు. నిర్వాసిత గ్రామాలను నేలమట్టం చేసేంతవరకూ నానా హడావుడి చేసిన మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు... ఈ తర్వాత కనీసం నిర్వాసితులను పరామర్శించకుండా ముఖం చాటేశారు. చివరకు నిర్వాసితుల కష్టాలు చూడలేక ఇటీవల రెడ్డి శాంతి ఇటీవల 300 మందికి దుప్పట్లు అందజేశారు. అయినా ప్రభుత్వం నుంచి స్పందన కొరవడింది. చివరకు అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులే సామాజిక స్పృహతో ముందుకొచ్చారు. కొత్త సంవత్సరం సందర్భంగా పుష్పగుచ్ఛాలు (బొకేలు), పండ్లు తీసుకొచ్చి ఉన్నతాధికారులకు శుభాకాంక్షలు చెప్పే సంప్రదాయాన్ని విరమించి ఆ మొత్తాన్ని దుప్పట్ల కోసం విరాళంగా ఇవ్వాలని జిల్లా కలెక్టరు కె.ధనంజయరెడ్డి, జాయింట్ కలెక్టర్ కేవీఎన్ చక్రధరబాబు కోరారు. దీంతో జిల్లాలోని వివిధ శాఖల ఉద్యోగులు స్పందించి రూ.12.50 లక్షల వరకూ విరాళాలు ఇచ్చారు. వాటితో ఐదు వేల దుప్పట్లను కొనుగోలు చేసి తాత్కాలిక గృహాల్లో ఉంటున్న నిర్వాసిత కుటుంబాలకు పంపిణీ చేపట్టారు. దోమతెరలను కూడా అందిస్తున్నారు.

పట్టా ఇచ్చి రోడ్డున పడేశారు...



మా ఊరు కూల్చేయడానికి ఇరవై రోజుల క్రితమే ఎల్ఎన్ పేట మండలం శ్యామలాపురం కరకవలసలో ఇంటి స్థలం పట్టా ఇచ్చారు. ముహూర్తం లేక ఇంటి నిర్మాణ పనులు మొదలెట్టలేదు. తడకలతో పాక వేసుకున్నాం. చలికి చచ్చిపోతున్నామా అన్నట్లుగా ఉంది మా పరిస్థితి.

– బెవర పగడాలమ్మ, నిర్వాసితురాలు

పోలీసులను పెట్టి తరిమేశారు



సంక్రాంతి వరకూ ఉండనీయమని కాళ్లావేళ్లాపడి బతిమిలాడాం. మా ఊరు పాడలి కూల్చేసి పోలీసులతో భయపెట్టి మమ్మల్ని తరిమేశారు. స్థలం పట్టా ఇచ్చిన శ్యామలాపురం దగ్గరి కరకవలస వచ్చేశాం. నెల రోజులుగా సామాన్లు ఆరుబయటే వదిలేశాం. రాత్రిపూట చలికి పిల్లలు వణికిపోతున్నారు. మంచిరోజులు వచ్చేవరకూ ఇల్లు కట్టుకోలేం. అప్పటివరకూ ఉండేందుకు పాక వేసుకుంటున్నాం.

– పెద్దకోట రమణమూర్తి, నిర్వాసితుడు

విన్నపాలు వినవలె..

▶మొదటిపేజీ తరువాయి

సార్లు నిర్వహించిన సభల్లో జిల్లాకు చెందిన వేలాది మంది దరఖాస్తులు చేశారు. అయితే అవి పరిష్కారానికి నోచుకోలేదు. దీంతో తాజాగా నిర్వహించే కార్యక్రమంపై కూడా జనం వ్యతిరేకంగా ఉన్నారు. అధికారుల సమయం, ప్రజా ధనం దుర్వినియోగం తప్ప.. ప్రయోజనం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత నాలుగు జన్మభూమి కార్యక్రమాల్లో 2,70,883 వినతులు అధికారులకు అందాయి. అయితే వీటిలో సగం కూడా పరిష్కారానికి నోచుకోలేదు.

–గతంలో ఇలా..

తొలి విడత జన్మభూమి కార్యక్రమం 2014 అక్టోబర్ రెండు నుంచి 20వ తేదీ వరకు జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 34 శాఖలకు సంబంధించి 1,74,153 వినతులు అధికారులకు అందాయి. వీటిలో ప్రధానంగా రెవెన్యూ సమస్యలపై 44,314 దరఖాస్తులు వచ్చాయి. అలాగే కొత్తగా రేషన్ కార్డులు కావాలని 36,557, ఇళ్లు మంజూరు చేయాలని 44,313, పంచాయతీ రాజ్ విభాగాని సంబంధించి 11,780, పింఛన్ల కోసం 12,502, తాగునీటి సమస్యలపై 2,190, ఇతర సమస్యలపై మరికొన్ని వినతులు అధికారులకు అందాయి. వీటిలో సగం కూడా పరిష్కారానికి నోచుకోలేదు 2015 జూన్ 3 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించిన జన్మభూమిలో కేవలం 6,155 సమస్యలే వచ్చాయి. 2016 జనవరి 2 నుంచి 11 తేదీ వరకు జరిగిన జన్మభూమి కార్యక్రమంలో 60,745 వినతులు వచ్చాయి. అయితే జన్మభూమి కమిటీల తీరుతో అర్హులైన వారికి ఎవరికీ సంక్షేమ పథకాలు మంజూరు కాలేదు. 2017 జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు నాలుగో విడత జన్మభూమి గ్రామ సభలను నిర్వహించినప్పటికీ జనం నుంచి ఎలాంటి స్పందన కనిపించలేదు. కేవలం అధికార పార్టీ నాయకుల హడావుడి తప్ప.. ఈ సభల ద్వారా జనానికి ఎలాంటి లబ్ధి చె?కూరలేదు. నాలుగో విడత సభల్లో 29,250 వచ్చాయి. వీటిలో చాలా దరఖాస్తులకు అతీగతి లేదు

రేపటి నుంచి అయిదో విడత..

5వ విడత జన్మభూమి–మా ఊరు కార్యక్రమం ఈ నెల రెండు నుంచి 11వ తేదీ వరకూ జరగనుంది. మండలాలు, పురపాలక సంఘాల్లో రెండు బ్యాచ్‌లుగా అధికారులు సభలు నిర్వహించనున్నారు.

పలాసలో అశ్లీల నృత్యాలు!

నిలిపివేయించిన పోలీసులు

కాశీబుగ్గ :

పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ కేటీ రోడ్డులోని ఓ రెస్టారెంట్ అండ్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం రాత్రి అశ్లీల నృత్యాల ప్రదర్శన విచ్చిలవిడిగా సాగాయి. మద్యం సేవించి ఉన్న అమ్మాయిలతో కొంతమంది నిబంధనలకు విరుద్ధంగా నూతన సంవత్సరం పేరుతో పార్టీలు చేసుకున్నారు. గుంటూరు, విశాఖపట్నం నుంచి అమ్మాయిలను తీసుకొని వచ్చినట్టు తెలిసింది. నిబంధనలకు విరుద్ధంగా అమ్మాయిలతో నృత్య ప్రదర్శనలు ఇస్తున్నట్టు తెలుసుకున్న పోలీసులు.. ఏఎస్ఐ అప్పలరాజు సిబ్బందితో అక్కడకు చేరుకున్నారు.

అయితే ఫంక్షన్‌హాల్ తలుపులు తీయలేదు. దీంతో కొద్దిసేపు రాద్ధాంతం జరిగింది. కాసేపటికి ఆర్గనైజర్లు రావడంతో ప్రదర్శనలను నిలిపివేశారు.

సీఐ కె.అశోక్‌కుమార్ వద్ద ఈ విషయమై ప్రస్తావించగా.. ప్రదర్శనలకు ఎటువంటి అనుమతులు లేవన్నారు. తమకు అందిన సమాచారం మేరకు సిబ్బందిని పంపించామన్నారు. అశ్లీల నృత్యాలు జరిగితే సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకుంటామన్నారు,

చురుగ్గా డబ్లింగ్ పనులు

పర్లాకిమిడి:

నౌపడా–పర్లాకిమిడి–గుణుపురం రైల్వే లైను డబ్లింగ్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. దీంతో గత వారం రోజులుగా పలు పాసింజరు రైళ్లు, రాజారాణి ఎక్స్‌ప్రెస్ కూడా ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈ పనులు విశాఖపట్నం సౌత్ ఈస్టు రైల్వే ఇంజినీర్ల పర్యవేక్షణలో జరుగుతున్నాయి. పర్లాకిమిడి రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారం ఎత్తు చేయాలని, పలు వెయింటింగ్, తాగునీరు, క్యాంటీన్, టాయిలెట్ రూంలు నిర్మించాలని పర్లాకిమిడి ఎమ్మెల్యే కె.సూర్యారావు కేంద్ర రైల్వే మంత్రికి వినతి పత్రం సమర్పించినట్టు తెలిపారు. పర్లాకిమిడికి రోజూ పూరీ–గుణుపూర్ ప్యాసింజరు, విశాఖపట్నం–గుణుపురం, భువనేశ్వర్–పర్లాకిమిడి, గుణుపూర్‌కు ఎక్స్‌ప్రెస్ ట్రైను వారంకు మూడు సార్లు వస్తున్నాయి.



నౌపడ-పర్లాకిమిడి ట్రాక్‌లో డబ్లింగ్ పనులు చేస్తున్న సిబ్బంది

ఇళ్లు నేలమట్టం

- ప్రభుత్వ తీరుపై నిర్వాసితుల ఆగ్రహం



ఇంటిని కూల్చుతున్న దృశ్యం

హిరమండలం: వంశధార రిజర్వాయర్ గట్టుకు (సేఫ్‌జోన్) 150 మీటర్ల దూరం వరకు ఉన్న ఇళ్లను పంచాయతీ కార్యాలయం వీధి, గాంధీనగర్ –1, గాంధీనగర్–2, పెరికివీధి, మార్కెట్ తదితర వీధుల్లోని నిర్వాసితుల ఇళ్లను అధికారులు ఆదివారం కూల్చి వేశారు. పాలకొండ ఆర్డీవో రెడ్డిగున్నయ్య, తహసీల్దార్ ఎం.కాళీప్రసాద్, వంశధార ఈఈ సీతారాంనాయుడు, పాతపట్నం సీఐ బీఎస్ఎస్ ప్రకాష్ పర్యవేక్షించారు. 95 ఇళ్లను నేలమట్టం చేశారు. ఎలైన్‌మెంటు సర్వేలో 9 ఇళ్ల తప్పాయి. సమస్యలు పరిష్కరించకుండానే బలవంతంగా ఖాళీ చేయించడం అన్యాయమని నిర్వాసితులు ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఐ కె.వెంకటేశ్వరరావు, ఆర్ఐ గౌరీశంకర్, సర్వేయర్ ప్రేమకుమార్, వంశధార డీఈలు బ్రహ్మానందం, శ్రీనివాసరావు, వీఆర్వో, వీఆర్ఏలున్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews









శాండ్‌విష్!



పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, కొత్త సంవత్సరానికి స్వాగతం చెబుతూ లక్ష్మీనర్సుపేట గ్రామానికి చెందిన తరణీ ప్రసాద్ మిశ్రా వంశధార నది వద్ద తయారు చేసిన సైకత శిల్పం చూపరులను ఆకట్టుకుంటోంది.

\- ఎల్.ఎన్ పేట

క్రీడాప్రాధికార సంస్థ తాత్కాలిక కార్యాలయం పనులు ప్రారంభం

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లా క్రీడాప్రాధికార సంస్థ (డీఎస్ఏ) తాత్కాలిక కార్యాలయం పనులు ప్రారంభమయ్యాయి. శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) భవనంలో తాత్కాలికంగా డీఎస్ఏ కార్యాలయ ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. డీఎస్ఏ చైర్మన్, జిల్లా కలెక్టర్ కె.ధనంజయరెడ్డి ఆదేశాల మేరకు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.బాబూరావు ఆ భవనాన్ని కేటాయించారు. దీంతో తాత్కాలిక కార్యాలయ భవనానికి మెరుగులు దిద్దే పనులు నిర్వహిస్తున్నారు. మరో నాలుగు రోజుల్లో 37వ ఏపీ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు జరగనున్న నేపథ్యంలో డీఎస్ఏ కార్యాలయం అందుబాటులో ఉండే విధంగా ముమ్మరంగా పనులు చేపడుతున్నారు.

నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తాం: కలెక్టర్

కొత్తూరు: వంశధార నిర్వాసితుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని కలెక్టర్ కె.ధనంజయరెడ్డి అన్నారు. మండలంలోని మెట్టూరు బిట్–2, బిట్–3 పునరావాస కాలనీల్లో ఉన్న ఇరపాడు, పెద్దమడి, పాడలి తదితర నిర్వాసితులు ఉంటున్న కాలనీల్లో ఆయన ఆదివారం పర్యటించారు. నిర్వాసితులు పడుతున్న కష్టాలను ప్రత్యక్షంగా చూశారు. కాలనీలో కలెక్టర్ ధనంజయరెడ్డి, ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, జేసీ చక్రధరబాబు, ఆర్డీవో రెడ్డి గున్నయ్యలతో పాటు పలువురు అధికారులు గ్రామాల్లోకి వెళ్లడంతో స్థానికులు సమస్యలు ఏకరువు పెట్టుకున్నారు. తాగునీరు, అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలలు, ఇళ్ల మంజూరుపై విజ్ఞప్తులు చేశారు.

సాక్షి ఎఫెక్ట్..

మెట్టూరుగూడలో గ్రామానికి ఆనుకుని శ్మశానం ఉన్న విషయమై సాక్షిలో ఆదివారం ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. శ్మశానాన్ని వేరే చోటకు మారుస్తామని తెలిపారు.



కొత్తూరు మండలం ఇరపాడు పునరావాస కాలనీలో ఇళ్లకు ఆనుకొని ఉన్న శ్మశానాన్ని తొలగించాలని కలెక్టర్‌ను కోరుతున్న స్థానికులు

చలించిన కలెక్టర్..

మెట్టూరు బిట్ పునరావాస కాలనీలో యాచక వృత్తి చేస్తున్న మహిళలను చూసి కలెక్టర్ చలించిపోయారు. వారికి దుప్పటి కప్పి ఓల్డేజ్ హోమ్‌కు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు.

‘కుటుంబంతో హాయిగా గడపండి’



ఎస్పీతో ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులు

శ్రీకాకుళం రూరల్: కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపాలంటే అది ఉద్యోగ విరమణతోనే సాధ్యపడుతుందని జిల్లా ఎస్పీ త్రివిక్రమవర్మ అన్నారు. జిల్లా కేంద్రంలో పనిచేసిన స్పెషల్‌బ్రాంచ్ ఎస్ఐ పీఎస్‌కే నారాయణ, రేగడి ఆమదాలవలసలో ఏఎస్ఐగా పనిచేసిన గురుగుబెల్లి జయరాంలు ఆదివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారిని అభినందించి ప్రశంసాపత్రం అందించారు. కార్యక్రమంలో డీఎస్పీ ఎం.కృష్ణమూర్తినాయుడు, సీఐ పైడయ్య, ఎస్ఐలు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



సెయిలింగ్ పోటీల్లో భారత్ విజయకేతనం

- ముగిసిన అంతర్జాతీయ పోటీలు

ముత్తుకూరు: శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం కృష్ణపట్నంపోర్టులో నాలుగు రోజులుగా నిర్వహించిన 9వ ఎడిషన్ ఇంటర్నేషనల్ యూత్ సెయిలింగ్ కాంపిపిషన్ ఆఫ్ ఇండియా’ పోటీలు ఆదివారం ముగిశాయి. చివరిరోజున జరిగిన ఫైనల్స్‌లో వివిధ దేశాల వేగాన్ని అధిగమించి భారతదేశం విజయ బావుటా ఎగురవేసింది. లేజర్–47 విభాగంలో భారత్‌కు చెందిన హర్షిత్ తోమర్ ప్రథమ, సమ్సురావు ద్వితీయ, టీ చిత్రష్ తృతీయ స్థానాలు కైవసం చేసుకొన్నారు. లేజర్ రేడియల్ విభాగంలో భారత్‌కు చెందిన విష్ణుశరవణన్ ప్రథమ, కెనెడాకు చెందిన ట్యాయ్ స్టెఫినెక్ ద్వితీయ, భారత్‌కు చెందిన గోవింద బైరాగి తృతీయ స్థానాలు సాధించారు. లేజర్–420 విభాగంలో భారత్‌కు చెందిన అన్వన్యబేహాన్ ప్రథమ, భరత్ ద్వితీయ, పునీత్‌కుమార్ సాహు తృతీయ స్థానాలను సొంతం చేసుకున్నారు. ఆప్టిమస్ విభాగంలో ఇండోనేషియాకు చెందిన రామ్‌దాన్ టిటో ప్రథమ, స్వీడన్‌కు చెందిన అలెగ్జాండర్ బేదిన్ ద్వితీయ, భారత్‌కి చెందిన ఈ దుర్గాప్రసాద్ తృతీయ స్థానాలు సొంతం చేసుకున్నారు. ఆప్టిమస్ గ్రీన్ విభాగంలో భారత్‌కు చెందిన బేతమల్ల సచిన్ ప్రథమ, పీ విశ్వనాథ్ ద్వితీయ, ఆర్యన్ ఆనంద్ తృతీయ స్థానాలు సాధించారు. కృష్ణపట్నంపోర్టు పోర్టు సౌత్ బెర్తుల వద్ద జరిగిన ఈ పోటీల్లో 11 దేశాలకు చెందిన 160 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.



సెయిలింగ్ పోటీల్లో పోటీలను పర్యవేక్షిస్తున్న పోర్టు ఉద్యోగులు





(Dwaraka) https://t.me/telugudailynews

కొండంత ఓదార్పు


పెద్దమ్మకు ధైర్యం చెబుతున్న జగన్

పెద్ద దిక్కు నువ్వే


అవ్వ సమస్యను ఆలకిస్తూ..

సంతోషాల సెల్ఫీ


జగనన్నతో సెల్ఫీ

అన్న దీవెన


చిన్నారికి నామకరణం చేసి..
చెల్లెమ్మను ఆశీర్వదిస్తూ..

Praja Sankalpa Yaatra

ప్రజా సంకల్ప యాత్ర



నవ సంకల్పం

నోటమాటరాని రైతులు
'పట్టు' తప్పుతున్న అన్నదాతలు
అప్పుల కుంపటిలో అక్కాచెల్లెమ్మలు
వైద్యానికి దూరమవుతున్న బడుగు జీవులు
పింఛన్ కోసం ఎదురు చూస్తున్న అవ్వాతాతలు..
కరువు నేలపై కంటికి కన్పించే దృశ్యాలు.



కొత్త ఏడాది సరికొత్తగా ఉండాలని..
సమస్యలన్నీ సమసిపోవాలని..
కర్షకుల కష్టాలు తొలగిపోవాలని..
రాజన్న కలలు నెరవేరాలని..
నవ సంకల్పంతో అడుగులేస్తున్న జగనన్నకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మూడో రోజు ఆదివారం జననేతకు తంబళ్లపల్లె నీరాజనం పలికింది.


అన్నయ్య దీవెన : చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తున్న జగనన్న

చిట్టి తల్లికి నామకరణం


చిన్నారికి విజయమ్మ అని నామకరణం చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి


సంఘ మిత్రల సమస్యలు వింటూ..

కొండంత ఆసరా..


అవ్వా.. మీ వెంటే ఉంటా..

జ'గ'నానందం


జగన్‌ను చూసేందుకు మేడలెక్కిన అభిమానులు

ఆరోగ్యంపై ఆరా


కన్నీళ్లు తుడుస్తూ..

భవిష్యత్‌కు భరోసా


రాజన్న బిడ్డను చూసి ఆనందం

ఆప్యాయతకు అండ


కష్టాలు వింటూ ..

విరిసి..మురిసి

పూల బాటలో పాదయాత్ర




అన్నయ్యతో చెల్లెమ్మలు


నిఘా నీడ : డ్రోన్ కెమెరాలతో పరిశీలన


మహా నివాళి: వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి

ఓటేయలేదని..



'అయ్యా.. రెండేళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగింది. ఆస్పత్రికి వెళితే కాలు తీసేసినారు. తిండి కూడా లేకుండా అల్లాడతా ఉండా. పింఛన్ కోసం రెండుసార్లు జన్మభూమిలో కాగితాలిచ్చినా. ఓసారి పేరు కూడా వచ్చింది. కానీ నేను టీడీపీ వాడిని కాదని పింఛన్ ఆపేసినారు' అంటూ తంబళ్లపల్లెలోని రేణిమాకులపల్లెకు చెందిన జబ్బార్ వాపోయాడు. మీరే న్యాయం చేయాలంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభ్యర్థించాడు. రేణిమాకులపల్లెకు చెందిన 48 ఏళ్ల మహబూబ్‌బాషా మాట్లాడుతూ తనకు పుట్టిన కొన్నాళ్లకే రెండు కాళ్లూ పనిచేయడం మానేశాయని, పింఛన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు వాపోయాడు. – చిత్తూరు అర్బన్

'పట్టు'తప్పతున్నాం!



'పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో పట్టు రైతులకు గవర్నమెంటు మంచి ఇన్‌సెంటివ్ ఇస్తా ఉండాది. మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏటా ఆరు పంటలు వేస్తా ఉండాం. ఎప్పుడూ రైతు అడిగిన ధర ఇవ్వలేదు. పట్టు గూళ్లు అమ్మితే.. కష్టం కూడా దక్కేదిలేదు. మీరు పెద్ద మనసు చేసుకుని పట్టుగూళ్లకు రూ.వంద ఇన్‌సెంటివ్ ఇస్తే మాబోటి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది..' అంటూ ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె కోళ్ల బైలుకు చెందిన అక్కుల్‌రెడ్డి కోరారు. – చిత్తూరు అర్బన్

ప్రశ్నిస్తే అరెస్టులు



'అన్నా.. 18 ఏళ్లుగా వెలుగు పథకంలో పనిచేస్తున్నాం. ఇప్పుడు సంఘమిత్రలుగా ఉన్నాం. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క పనినీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రతి పల్లెకూ తిరుగుతున్నాం. కానీ మాకిచ్చేది నెలకు రూ.1,250లే. అది కూడా గ్రామ సంఘం నుంచి తీసుకోమంటా ఉండారు. కనీసం ఉద్యోగ భద్రత లేదు. దానిక్కూడా బాధ లేదు. మమ్మల్ని మనుషులుగా గుర్తిస్తేచాలు. మా డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీద్దీమన్నా.. ధర్నా చేద్దామనుకున్నా వెంటనే అరెస్టు చేసేస్తా ఉండారు. ఇదేం పద్ధతన్నా' అంటూ తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లెకు చెందిన మహిళలు ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. సంఘమిత్ర వ్యవస్థను పటిష్టం చేయాలని, నెలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలని కోరారు. – చిత్తూరు అర్బన్

బాబు మోసం



'డ్వాక్రా రుణాల మాఫీ పేరిట సీఎం చంద్రబాబు మహిళా లోకాన్ని మోసం చేశారు. ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో మూడు వేల రూపాయలిచ్చి, అదికూడా అకౌంట్లో నుంచి డ్రా చేసుకోకూడదని ఆంక్షలు పెట్టారు. పావలా వడ్డీ కూడా రద్దు చేయలేదు. వాటిపై రూ.1.5 పైసలు వడ్డీ కడుతున్నాం' అంటూ జల్లావారిపల్లెకు చెందిన గణేష్ మహిళా సంఘ సభ్యురాలు సరస్వతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు జగన్‌మోహన్ రెడ్డికి కష్టాలు తెలియజేశారు. – తంబళ్లపల్లె